



# విజయభాను







హైదరాబాద్, బుధవారం 01-11-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 37 సంచిక : 48 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పటేల్ వారసత్వాన్ని విస్మరించారు




- గుజరాత్‌లో ఐక్యతా పరుగు
- ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కాంగ్రెస్ పార్టీ దారుణంగా విస్మరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. దేశానికి తొలి ఉపప్రధానిగా పనిచేసిన పటేల్ సేవలను కూడా తుడిచివేసేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందన్నారు. పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లో ఆయన మంగళవారం ఉదయం ఐక్యతా పరుగును ప్రారంభించారు. ధ్యాన్‌చంద్ స్టేడియంలో ఈ కార్యక్రమానికి తరలివచ్చిన వారిని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. పటేల్ వారసత్వాన్ని గత ప్రభుత్వాలు తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయి. దేశంలోని నూతన తరానికి సర్దార్ పటేల్ పాత్రను కనీసం పరిచయం చేయలేదు. చరిత్రలో వారి సేవలను తుడిచిపెట్టేందుకు లేదా ప్రాధాన్యతలను తగ్గించే యత్నంలో భాగంగానే ఇలా నిర్లక్ష్యం చేశారు. ఓ రాజకీయ పార్టీ పటేల్‌ను పితామహుడిగా భావించినా, భావించకపోయినా... దేశ

తరువాయి 2లో

## వర్సిటీల భూముల రక్షణకు కట్టుబడి ఉన్నాం



హైదరాబాద్: విశ్వవిద్యాలయాల భూములు కాపాడుకునేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భూములు ఇతర సంస్థలకు ఇవ్వడంపై మండలి సభ్యులు ఎంఎస్ ప్రభాకర్, రామచంద్రరావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమాధానమిచ్చారు. ఈ విషయమై కడియం మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో 1627 ఎకరాల భూమి ఉంటే...ఇందులో 187.512 ఎకరాల భూమిని 24 ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు గత ప్రభుత్వ హయాంలోనే లీజ్ కు ఇచ్చినట్లు తెలిపారు. ఈ లీజ్ గడువు ముగిసినా.. నాలుగు సంస్థలు ట్రాన్స్ కో, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్-సీవరేజ్ బోర్డ్, సెస్ సంస్థలు మళ్లీ లీజ్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వం వద్దకు వచ్చాయని..అయితే లీజ్ రేట్లను పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీఓ 571 ప్రకారం లీజ్ రేట్లను పెంచి రెన్యువల్ చేయడం జరిగిందని వెల్లడించారు.

లీజ్ రెన్యువల్ చేసిన వాటిలో ట్రాన్స్ కో కు 59 లక్షల రూపాయలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కు లక్ష రూపాయలు , సెస్ కు 50 వేల రూపాయలు, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ కు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున లీజ్ కు ఇవ్వడం జరిగిందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని 1627 ఎకరాల్లో 255.8 ఎకరాలను వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు లీజ్ కోసం, అక్కడి నిరుపేదల ఇళ్ల నిర్మాణం కోసం ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. 56 ఎకరాలు ఆక్రమణకు గురి అవుతున్న అంశం సుప్రీం కోర్టులో ఉంది. అయితే ఈ 56 ఎకరాలు ప్రస్తుతం పూర్తిగా కాంపౌండ్ వాల్ పరిధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధీనంలోనే ఉందని తెలిపారు. 24 ఎకరాల భూమిలో ఉస్మానియా లోని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఉన్నారు. వీరికి ప్రభుత్వం తరుపున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆ భూమిని పరిరక్షించే చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కడియం చెప్పారు. లీజ్ గడువు పూర్తికాని సంస్థల లీజ్ ధరలను కూడా పెంచాలన్న గౌరవ సభ్యుల ప్రతిపాదనను ప్రభుత్వం న్యాయ సలహా తీసుకొని.. అంశాన్ని పరిశీలిస్తుందని కడియం సమాధానమిచ్చారు.

## రేవంత్ కాంగ్రెస్‌లో చేరిక

- రాహుల్ సమక్షంలో పార్టీ తీర్థం
- రేవంత్‌తోపాటు ఆయన అభిమానులూ..



దిల్లీ : తెదేపాను వీడిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ సమక్షంలో రేవంత్ ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం నుంచి రేవంత్‌ను రాహుల్ గాంధీ నివాసానికి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ కుంతియా తీసుకొచ్చారు. అనంతరం రేవంత్‌ను పార్టీలోకి రాహుల్‌గాంధీ సాదరంగా ఆహ్వానించారు. రేవంత్‌తోపాటు ములుగు మాజీ ఎమ్మెల్యే సీతక్క, వేంనరేందర్‌రెడ్డి, విజయరమణారావు, అరికెల, బోడ జనార్దన్, మేడిపల్లి సత్యం తదితరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

మరికాసేపట్లో రేవంత్ చేరికను మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఏఐసీసీ అధికారికంగా ప్రకటించనుంది. కాంగ్రెస్‌లో రేవంత్‌కు ఏ బాధ్యతలు అప్పగిస్తారో తెలియాల్సి

తరువాయి 2లో

## తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో కంప్యూటర్ల ఏర్పాటు

### గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రాంతీయ, జిల్లా, శాఖ గ్రంథాలయాల్లో అంచెల వారిగా కంప్యూటర్లను ఏర్పాటు చేస్తామని గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ వెల్లడించారు. ఆధునిక కాలంలో ముందుకు వెళ్లాలంటే కంప్యూటర్ల వాడకంపై పరిజ్ఞానం కలిగి ఉండాలని ఆయన సూచించారు. డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్, ఇండియన్ పబ్లిక్ లైబ్రరీ మూవ్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా తెలంగాణలోని 31 జిల్లాలకు చెందిన గ్రంథపాలకులకు నిర్వహించిన కంప్యూటర్ల వాడకంపై శిక్షణ ముగింపు నిర్వహించారు. అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ అయాచితం శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రంథపాలకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ల వాడంకపై తెలుసుకుని అలాగే వదిలివేయకుండా నిరంతరం ప్రాక్టీస్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయ వ్యవస్థ పటిష్ఠంగా ఉందనీ, విలువె%న పుస్తకాలు, సొంత భవనాలు, కార్యాలయాలున్నాయని గుర్తు చేశారు. వచ్చే నెలలో రాష్ట్రవ్యాప్తంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అవసరమైన

తరువాయి 2లో

## ఎందుకీ దుష్ట సంస్కృతి?

### విశాఖ అందాల పోటీపై లక్ష్మీపార్వతి ధ్వజం



విశాఖపట్నం: పోలీస్ వ్యవస్థ చంద్రబాబుకు తొత్తులా వ్యవహరిస్తోందని లక్ష్మీపార్వతి మండిపడ్డారు. మహిళలపై దాడులకు నిరసనగా విశాఖపట్నంలో మంగళవారం వైఎస్సార్ సీపీ నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికార పార్టీకి పోలీస్ వ్యవస్థ చెంచాలా పనిచేస్తోందని, మహిళలపై దాడులను అరికట్టడంలో విఫలమైందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖలో భూకబ్జాలు, రౌడీయిజం రాజ్యమేలుతున్నాయని

తరువాయి 2లో

## ఆర్టీసీకి వెయ్యి కొత్త బస్సులు!



అమరావతి: ఆర్టీసీ బస్సులు వరుస రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రమాదాలను తగ్గించడం కోసం డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆర్టీసీ యాజమాన్యానికి సూచించారు. ఏడాదికోసారి తప్పకుండా బస్సులకు

తరువాయి 2లో

## అమరావతి రైతులకు సింగపూర్‌లో స్వాగతం

### 4 రోజులపాటు పర్యటన .. అక్కడి అభివృద్ధి అంశాలపై పరిశీలన

సింగపూర్ : ఏపీ రాజధాని నుంచి సింగపూర్ చేరుకున్న అమరావతి రైతులకు అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. సింగపూర్ తెదేపా ఫోరం ప్రతినిధులు జైరాం, చెన్నపాటి భానుచంద్ ఆధ్వర్యంలో సింగపూర్ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు ఇచ్చి రైతులను ఆహ్వానించారు. సోమవారం 34 మంది రైతుల తొలిబృందం సీఆర్డీఏ అధికారులతో కలిసి సింగపూర్ వెళ్లింది. ఈ బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెలగపూడి సచివాలయంలో శుభాకాంక్షలు తెలిపి వీరి పర్యటనను లాంఛనంగా ప్రారంభించారు. నాలుగు రోజులపాటు సింగపూర్‌లో వివిధ ప్రాంతాల్లో రైతులు పర్యటిస్తారు. 40 ఏళ్లలో సింగపూర్ అభివృద్ధి ఎలా సాధించిందనే అంశంపై అధ్యయనం చేసి అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించుకుంటారు.

అభివృద్ధి దశలో అక్కడి ప్రజలకు ఎలాంటి అవకాశాలు వచ్చాయి? వాటిని ఎలా వినియోగించుకుని అభివృద్ధి చెందారనే అంశాలను ఈ పర్యటనలో రైతులు పరిశీలిస్తారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ చెన్నకేశవరావు తదితరులు రైతులతో ఉన్నారు.






### టేకిట్ ఈజీ



మీతో తర్వాత ...
ముందు మీ కుక్కని
ఇంటర్వ్యూ చేస్తాం సార్ !

## పారదర్శక సేవలే లక్ష్యం

### ఎస్‌బీఐ సీజీఎం హరదయాళ్ ప్రసాద్



హైదరాబాద్: అవినీతిని సహించేది లేదని, నిబద్ధత, పారదర్శకతతో సేవలందించడమే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) లక్ష్యమని బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) హరిదయాళ్ ప్రసాద్ పేర్కొన్నారు. జాగరూకత అవగాహన వారోత్సవం-2017 కార్యక్రమంలో భాగంగా కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లోని ఎస్‌బీఐ ప్రాంతీయ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీజీఎం హరిదయాల్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంక్ అధికారులు, ఉద్యోగులతో నిబద్ధత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా లక్ష్యం అవినీతిరహిత భారతదేశం అనుసరించి ఎస్‌బీఐ తన కార్యకలాపాలన్నింటిలో నిబంద్ధత, పారదర్శకత పాటించేందుకు పునరంకితం అవుతుందన్నారు. తమ బ్యాంక్

తరువాయి 2లో

# ఘనంగా దేవర్ గురు పూజోత్సవం



చెన్నై : ముత్తు రామలింగ దేవర్ జయంత్యుత్సవాలు, గురు పూజోత్స వాన్ని పురస్కరించుకొని ఆయన స్మారక మందిరంలో జరిగిన కార్య క్రమాల్లో ముఖ్యమంత్రి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘన నివాళులర్పించారు. డీఎంకే కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్, ఇతర రాజకీయ పార్టీల నేతలూ దేవర్‌కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. రామ నాథపురం జిల్లా పసుంపొన్ గ్రామంలో ఈ నెల 28న వేడుకలు ప్రారంభమైన విషయం తెలిసిందే.

తొలి రోజు ఆధ్యాత్మిక, రెండో రోజు రాజకీయోత్సవం జరిగాయి. గురు పూజ నిర్వహించారు. స్మారక మంది రం ఇన్‌ఛార్జి గాంధీమీనాళ్ నటరాజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానిక పలువురు మహిళలు 'ముళ్కైప్పారి'లతో వూరేగింపుగా తరలివచ్చారు. పలు ప్రాంతాల నుంచి యువకులు జ్యోతితో చేరుకున్నారు. స్వర్ణకవచంలో మెరిసిపోతున్న ముత్తు రామలింగ దేవర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉదయం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్ సెల్వం, మంత్రులు దిండుకల్ శ్రీనివాసన్, సెల్లూర్ రాజు, కామరాజ్, ఓ.ఎస్.మణి యన్, విజయభాస్కర్, భాస్కరన్, ఆర్బీ ఉదయకుమార్, డాక్టర్ మణికంఠన్, ఎంపీ అన్వర్‌రాజా, జిల్లా కలెక్టర్ నటరాజన్ తదితరులు దేవర్ స్మారక మందిరంలో పుష్పగుచ్ఛంఉంచి నివాళులర్పిం చారు. డీఎంకే తరపున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు తంగవేలన్, ఐ.పెరియ స్వామి, సాత్తూర్ రామ చంద్రన్, తంగంతెన్నరసు, కె.ఎన్.నెహ్రూ, సత్యమూర్తి, పెరియకరుప్పన్ తదితరులు అంజలి ఘటించారు.

టీఎన్‌సీసీ అధ్యక్షుడు తిరునా వుక్కరసర్, కేంద్ర మంత్రి పొన్.రాధాకృష్ణన్, ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో, మూవేందర్ మున్నేట్ర కళగం వ్యవస్థాపకుడు శ్రీధర్ తదితరులు దేవర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ప్రత్యేక కోసల రాష్ట్ర సాధనే ధ్యేయం

### నవంబరు 24న కోసల బంద్‌కు సహకరించండి

బరగఢ్ : ప్రత్యేక కోసల రాష్ట్ర సాధనే ధ్యేయంగా పశ్చిమ ఒడిశా కోసల సమన్వయ సమితి కేంద్రీయ అధ్యక్షుడు ప్రమోద్ మిశ్ర తెలిపారు. బలంగీర్‌లో కోసల సమన్వయ సమితి సమీక్షా సమావేశం జరిగింది. ప్రమోద్ మిశ్ర అధ్యక్షతన జరిగిన సభకు బలంగీర్ జోన్‌లోని బలంగీర్, సోన్‌పూర్ జిల్లాలకు చెందిన కోసల నేతలు కార్యకర్తలు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రత్యేక కోసల రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ నవంబరు 24న బలంగీర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బలంగీర్, సోన్‌పూర్ జిల్లాల్లో బంద్ నిర్వహించాలని నిర్ణయించారు. అందుకు ఇరు జిల్లాలకు చెందిన కోసల వాదులు, న్యాయ వాదులు, విద్యార్థులు వివిధ సంఘాలు బంద్ విజయవంతానికి సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో మనోరంజన్ సాహు, గొలెక్‌నాథ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాధర్‌పూర్ కాళీ నిమజ్జనాలు



కటక్ : కటక్ విద్యాధర్‌పూర్ ప్రాంతంలో కాళీ ప్రతిమల నిమజ్జ నాలు ఘనంగా జరిగాయి. విద్యాధర్‌పూర్ ప్రాంతంలో 40కి పైగా పూజా కమిటీలు ప్రతిమలను భాజా భజంత్రిలతో వూరే గించి మహానదిలో నిమజ్జనం చేశారు. ఈ ప్రాంతంలో ఏటా 10రోజుల పాటు ప్రతిమలకు పూజలు జరుపుతారు. మండపాల నుంచి ప్రతిమలను జాతర కేంద్రానికి తీసుకొచ్చారు. జాతర మైదానంలో ఒకేచోట కాళీ ప్రతిమలను ఉంచి ప్రదర్శన జరిపారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు జాతర మైదానంకు చేరుకుని కాళీ ప్రతిమలను తిలకించారు.

## నిరుపేద వృద్ధులకు చేయూత

సిమిలిగుడ : సామాజిక సేవ చేయాలన్న లక్ష్యంతో పాటు చలికాలం వృద్ధులకు చేయూతను అందించేందుకు హాల్ ఉద్యోగి సుశాంత్‌కుమార్ మల్లిక్ ముందుకు వచ్చారు. సునాబెడ ఏఐఎఫ్‌లో ఉన్న జగన్నాథ వృద్ధాశ్రమంలో ఉండే నిరుపేద వ ృద్ధులకు సుశాంత్ రగ్గులను పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు విశ్వజిత్‌రాయ్, అమియ్‌మిశ్ర తదితరులు పాల్గొన్నారు. వృద్ధులకు ఆహారాన్ని అందించారు.

## దేశాభివృద్ధిలో ఉత్పత్తిరంగం వాటా కీలకం



బెంగళూరు : దేశ ఆర్థికాభివృద్ధిలో తయారీ రంగం కీలక వాటా కలిగి ఉందని కేంద్ర మంత్రి అనంతకుమార్ అభిప్రాయం వెలి బుచ్చారు. తుమకూరు రోడ్డులోని బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శన కేంద్రం ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ షో-2017ను ఆయన ప్రారంభించారు.

భారత్‌లో తయారీ నినాదానికి అనుగుణంగా వచ్చే 2025 నాటికి ఈ రంగం 35 శాతం ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు.

చిన్న, మధ్యతరహా పరిశ్రమల విభాగంలో నిరర్థక ఆస్తుల వదిలించుకునే అంశంలోని సవాళ్లను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సమావేశంలో ఐఎంఎస్ ప్రతినిధులు పి.రామదాస్, హెచ్.వి.ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలు ప్రారంభం

పర్లాఖెముండి : ఒడిశా రాష్ట్రస్థాయి యోగా ఛాంపియన్‌షిప్-2017 పోటీలు పర్లాఖెముండి బాలురోన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. సెంచూరియన్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అనితాపాత్ర్ ద్వీప ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర పాఠశాలల క్రీడాసంఘం, జిల్లాల క్రీడా సంఘాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. కార్యక్రమంలో తహసిల్‌దార్ కేధారినాథ్‌బొయి, జిల్లా విద్యాధి కారి సంజీవ్‌కుమార్ సింగ్, ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన జగన్నాథబొయి, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్స్వయి తదితరులు పాల్గొన్నారు. ఎస్.లక్ష్మణరావు, చిత్రారథ్, హరిహరదాస్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. 23 జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు కార్య క్రమంలో పాల్గొనేందుకు వచ్చారు.

## 6న రాష్ట్రానికి ప్రధాని మోదీ రాక

చెన్నై: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబరు 6న చెన్నైకి రానున్నారు. ఒకరోజు పర్య టనలో ఆయన ప్రముఖ తమిళ పత్రిక 'దిన తంతి' 75వ వార్షికోత్సవాల్లో పాల్గొననున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు చెన్నైకి చేరుకుంటారు. మద్రాసు విశ్వవిద్యాలయంలోని సెంటినరీ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుంచి జరిగే దిన తంతి వజ్రోత్సవాల్లో గంటపాటు పాల్గొననున్నారు. అనంతరం ప్రధానమంత్రి కార్యాలయంలో ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరవుతారు. ఈ కార్యక్రమం నగరంలోని రాజా అన్నామలై పురంలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుంది. అనంతరం 12.45కు చెన్నై విమానాశ్రయానికి ప్రధాని చేరు కుని ఢిల్లీకి బయలుదేరతారు. ఈ నేపథ్యంలో అధికారులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

ఇటీవల రామేశ్వరంలో అబ్దుల్ కలాం స్మారక మందిరం ప్రారంభోత్సవంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ ఏడాది డిసెంబరులో ఎంజీఆర్ శతజయంతి వేడుకల్లో కూడా పాల్గొంటారని సమాచారం.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 95 వసతి గృహాలు



భువనేశ్వర్ : కేబీకే జిల్లాల్లో ఉంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యారంగంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం ప్రత్యేక కార్య క్రమాలు చేపడుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ శాఖ మంత్రి రమేష్ మాఝి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొరాపుట్, బొలంగీర్, కలహండి జిల్లాల్లో ప్రభుత్వం రూ.88 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 95 వసతి గృహాలు నిర్మించనున్నట్టు తెలిపారు. 95వసతి గృహాల్లో ఎస్సీ విద్యార్థులకు 60, ఎస్టీ విద్యార్థు లకు 35 నిర్మిస్తామన్నారు. అలాగే బరగఢ్ జిల్లాలో ఉన్న సేవాశ్రమంకు హైస్కూల్ హోదా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని తెలిపారు.

## క్షయ వ్యాధిగ్రస్థులకు ఇకపై రోజూ మందులు

### సీడీఎంఓ సరోజ్ కుమార్ మిశ్ర

బ్రహ్మపుర : క్షయ వ్యాధి పీడితులు అంతకంతకూ పెరుగుతున్నారని, చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ వ్యాధి బారిన పడు తున్నారని, జిల్లాలో ప్రతీ మూడు నెలలకోసారి వ్యాధి పీడితుల సంఖ్య కొత్తగా 1200-1400ల వరకూ ఉంటోందని, వ్యాధి నియంత్రణకు మరింత నాణ్యమైన ఔషధాలు అందజేస్తామని గంజాం జిల్లా ముఖ్య వైద్యాధికారి (సీడీఎంఓ) సరోజ్ కుమార్ మిశ్ర చెప్పారు. క్షయ వ్యాధి గ్రస్థులు ప్రతిరోజూ వేసుకునే ఔషధాల పంపిణీ ప్రారంభ కార్యక్రమం సోమవారం జరిగింది. స్థానిక సిటీ ఆసుపత్రిలోని జిల్లా క్షయ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీఎంఓ మిశ్ర మాట్లాడుతూ ఇంతవరకూ కొత్తగా క్షయ వ్యాధి పీడితులకు ఆరు నెలల పాటు వారానికి మూడు రోజులు ఔషధాలు అందజేసేవారమని, పాత రోగులు ఎనిమిది నెలలపాటు వారానికి మూడు రోజులు ఔష ధాలు వేసుకునేవారన్నారు. కొత్తగా పంపిణీ చేపట్టిన ఔషధాలు గతంకన్నా తక్కువ మాత్రలని, వీటిని క్రమం తప్పకుండా ప్రతిరోజూ వేసుకోవాలన్నారు.

దీని ద్వారా ఔషధాలు వేసుకుంటున్న పీడితులకు మరోసారి క్షయ సోకే అవకాశం తక్కువని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు క్షయ వ్యాధిగ్రస్థులకు ఆయన ఔషధాలను అందజేసి, అక్కడే వారితో తొలిరోజు మాత్రలు వేయించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ అర్బన్ మిషన్ జిల్లా కార్యక్రమ అధికారి శ్యాంసుందర్ త్రిపాఠి, జిల్లా క్షయ కేంద్రం వైద్యాధికారి గీత్‌మయ పట్నాయక్, సిటీ ఆసుపత్రి క్షయ, ఛాతి విభాగం వైద్య నిపుణుడు ఖిరోద్‌చంద్ర సాహు తదితరులు పాల్గొన్నారు.

## హంపీ ఉత్సవాలకే 'శోభ'యాత్ర

హొసపేటె : బళ్లారి, పొరుగు జిల్లాల్లోని జానపద కళలు, సంప్రదాయాలను హంపీకి వచ్చే పర్యాటకులకు పరిచయం చేసేందుకు హంపీ ఉత్సవాల్లో నవంబరు 3న సాయంత్రం శోభాయాత్ర నిర్వహించనున్నారు. సుమారు 25 కళాబృందాల్లో వెయ్యి మంది కళాకారులు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. బళ్లారి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న సంప్రదాయాలు, సంస్క ృతి, ఆచరణలు, పూజా పద్ధతులను ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. జిల్లా కళాకారులకే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఇంకా రామనగర, హావేరి, హాసన, బెళగావి, గదగ్, చిత్రదుర్గం, తుమకూరు, బెంగళూరు, ధార్వాడ జిల్లాల నుంచి కూడా కొంత మంది కళాకారులు పాల్గొంటారు. విరూపాక్షేశ్వర ఆలయం నుంచి ప్రధాన వేదిక వరకు ఈ శోభాయాత్ర సాగుతుంది. ఉత్సవాలను ప్రారంభించే ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనటం ఆనవాయితీగా వస్తోంది.

**5న జానపద వాహిని**

ఉత్సవాల ముగింపు రోజు 5వ తేదీ సాయంత్రం ఉద్దాన వీరభద్రేశ్వర ఆలయం నుంచి జానపద వాహిని కార్యక్రమం జరుగుతుంది. ఇందులో 24 కళాబ ృందాలతో సహా పలు శకటాలు కూడా పాల్గొంటాయి. డోలు వాయిద్యం, సోమన కుణిత ప్రముఖమైనవి.హంపీ ఉత్సవాల్లో ఈ సారి మహిళలకు పెద్దపీట వేశారు. వారి కోసం ఆరు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇన్నేళ్లు మహిళా, పురుషులను కలిపి కవిగోష్ఠి నిర్వహించేవారు. తొలిసారి మహిళా కవిగోష్ఠి నిర్వహిస్తున్నారు. ఉత్సవాల మొదటి రోజు 3న ఉదయం విరూపాక్ష ఆలయంలో ఏర్పాటు చేసిన వేదికలో కవిగోష్ఠి ఉంటుంది. సుమారు 15 మంది కవయిత్రులు పాల్గొంటున్నారు. అదే విధంగా సాయంత్రం అదే వేదికపై మహిళా ఉత్సవం ఉంటుంది. యువ కవయిత్రులకు ఇక్కడ వచనగాయన, గేయాలాపన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సుమారు 13 మంది పాల్గొంటున్నారు. అదే విధంగా 4న హొసమలపనగుడిలో ఏర్పాటు చేసిన కుస్తీ పోటీల్లో మహిళలకు అవకాశం కల్పించారు.

**మొదటి పేజీ తరువాయి**

### పారదర్శక సేవలే లక్ష్యం

అవినీతిని సహించదని స్పష్టం చేశారు. వారోత్సవాల సందర్భంగా అవినీతిపై అవగాహన కల్పించి ప్రజలను చె%తన్యవంతులను చేయడానికి ఎస్‌బీఐ తనవంతు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ శాఖల్లో అవినీతి నిరోధక చర్యలపై ఖాతాదారుల సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లల్లో అవినీతి పట్ల అవగాహన కల్పించడం, సత్ప్రవర్తన, నిజాయతీని పెంపొందించడానికి పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీజీఎం వివరించారు. జాగరూకతకు సంబంధించిన అంశాలపై తమ సిబ్బందికి ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించగా 72 శాతం మంది పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లోకంప్యూటర్ల ఏర్పాటు

ఏర్పాట్లు చేపడుతోందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు రమణకుమార్, గ్రంథపాలకులు శ్రీహరి శంకర్, రవిందర్ చారి, ఏవీఎన్ రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### పటేల్ వారసత్వాన్ని విస్మరించారు

యువత ఆయనను మరిచిపోయేలా మాత్రం చేయకూడదు. సర్దార్ పటేల్‌ను విస్మరించే ప్రయత్నాలపై భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ సైతం విచారం వ్యక్తం చేశారు.. అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలోనూ, స్వాతంత్ర్యం అనంతరం పటేల్ దేశానికి చేసిన సేవలపై గర్విస్తున్నాం... ప్రతి సర్దార్ పటేల్ జయంతి రోజున తప్పకుండా ఆయనను గుర్తుచేసుకుంటాం అని యువకులతో ప్రమాణం చేయించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, క్రికెటర్ సురేశ్ రైనా, వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరీ, జిమ్నాస్ట్ దీపాకర్మాకర్, హాకీ క్రీడాకారుడు సర్దారా సింగ్ సహా పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా పటేల్ జయంతి సందర్భంగా ఇవాళ దేశమంతటా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.

### రేవంత్ కాంగ్రెస్‌లో చేరిక

మాజీ ఎమ్మెల్యే సీతక్క, వేంనరేందర్‌రెడ్డి, విజయరమణారావు, అరికెల, బోడ జనార్ధన్, మేడిపల్లి సత్యం తదితరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

మరికాసేపట్లో రేవంత్ చేరికను మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఏఐసీసీ అధికారికంగా ప్రకటించనుంది. కాంగ్రెస్‌లో రేవంత్‌కు ఏ బాధ్యతలు అప్పగిస్తారో తెలియాల్సి ఉంది. ఇటీవల తెదేపాకు, ఆ పార్టీ పదవులకు, శాసనసభ సభ్యత్వానికి రేవంత్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

### ఎందుకీ దుష్ట సంస్కృతి?

విమర్శించారు. భూముల కబ్జాపై తూతూ మంత్రంగా కమిటీ వేశారని, ఈ వ్యవహారంలో దర్యాప్తును గాలికి వదిలేశారని అన్నారు.

ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి టీడీపీని హస్తగతం చేసుకున్న చంద్రబాబు ఆ పార్టీని భ్రష్టుపట్టించారని దుయ్యబట్టారు. కబ్జా రాజకీయాలు, రోడ్డుపై మానభంగాలు ఇదా ప్రభుత్వ విధానమంటూ ప్రశ్నించారు. టీడీపీని కార్పొరేట్ వ్యక్తులకు అమ్మేశారని ఆరోపించారు. అందాల పోటీకి వ్యతిరేకంగా ఆందోళన చేపడితే మహిళలను దారుణంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు కూడా బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు విఫలయత్నం చేశారని గుర్తు చేశారు. ఎందుకు ఈ దుష్ట సంస్కృతిని ప్రవేశపడుతున్నారని, దీన్నిబట్టే చంద్రబాబు ఎలాంటివారో అర్థమవుతోందని అన్నారు. ధర్నాలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీకి వెయ్యి కొత్త బస్సులు!

బస్సులకు ఫిట్‌నెస్ తనిఖీలు చేపట్టాలని ఆయ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. డొక్కుగా మారిన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సుల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ప్రస్తుతం ఏపీఎస్‌ఆర్టీసీలో 5 శాతం బస్సులు పదేళ్లకు పైగా సేవలు అందిస్తుండగా.. పది శాతం బస్సులు 12 లక్షల కి.మీ.కు పైగా ప్రయాణించాయి. దీంతో అవి ఎప్పుడు ఆగిపోతాయో తెలియని

## విద్య హక్కు అని తెలుసుకోండి

### రెండ్రోజుల విద్యా సమావేశంలో వక్తలు

బెంగళూరు : ప్రాథమిక విద్యాభ్యాసం కన్నడ మాధ్యమంలో ఉండేలా చూడటంతో పాటు, విద్యా హక్కు చట్టం గురించి జాగ ృతి కల్పించేందుకు అధ్యాపకుల భవన్‌లో ఏర్పాటు చేసిన రెండ్రోజుల విద్యా సమావేశాన్ని కన్నడ అభివ ృద్ధి ప్రాధికార అధ్యక్షుడు ఆచార్య సిద్ధరామయ్య, మంత్రి తన్వీర్‌సేఠ్ ఇక్కడ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఈ సందర్భంగా సిద్ధరామయ్య పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాల్లో బోధన సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్న వారు చేయూతనిచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం వరకు కొనసాగనున్న ఈ సదస్సును జాతీయ న్యాయకళాశాల ప్రతినిధులు ఏర్పాటు చేశారు.

విద్యాహక్కు చట్టం, ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఉపాధ్యాయులకు న్యాయ కళాశాల ప్రతినిధులు బోధన చేయనున్నారు. సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీష్, విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొదుపు మంత్రం పాటించండి




రాయగడ : ప్రతిఒక్కరూ పొదుపు మంత్రాన్ని పాటిస్తూ, అనవసర ఖర్చులు తగ్గించుకుంటే కుటుంబ ఆర్థిక పరిస్థితులే కాక రాష్ట్ర, దేశ ఆర్థిక పరిస్థితులు బాగుంటాయని పాలనాధికారిణి పూనంగుహ అన్నారు. ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా జిల్లా చిన్న మొత్తాల పొదుపు విభాగం ఆధ్వర్యంలో జీసీడీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిన్న మొత్తాల పొదుపు విభాగం జిల్లా అధికారి ధ్రువకుమార్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే కిడ్డీబ్యాంకులో దాచుకుంటూ వాటిని బ్యాంకు ఖాతాలలో పొదుపు చేసుకుంటే భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ మురళీధర్‌స్వాయ్ గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్‌దాస్, సునీల్ కుమార్ మహాపాత్ర్, జిల్లా ప్రజా సంబంధాల అధికారి రబిచంద్రనాయక్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పొదుపు ఆవశ్యకతను తెలిపే ప్లకార్డులు పట్టి ర్యాలీ చేపట్టగా పాలనాధికారిణి జెండా వూపి ప్రారంభించారు.

కొరాపుట్: కొరాపుట్‌లో ప్రపంచ చిన్న పొదుపుల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిన్న చిన్న పొదుపులతో ఆనందమయ జీవితం అన్న సందేశాన్ని ప్రచారం చేసే విధంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీని అధికారి రాయ్‌గురు ప్రారంభించారు. పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## కనకదాసు సద్భావన యాత్ర షురూ

బెంగళూరు : కనకదాసు ఆదర్శాలు, తత్వాలను ప్రచారం చేసి, ప్రజల్లో జాగ ృతి కల్పించే దిశగా కనక సద్భావన యాత్రను గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్నట్లు మంత్రి హెచ్.ఎం.రేవణ్ణ వెల్లడించారు. నగరంలోని కాగినెలె గురుపీఠం ఆవరణలోని బీరలింగేశ్వర ఆలయం వద్ద కనక సద్భావన జ్యోతి యాత్రను ఆయన సోమవారం ప్రారంభించారు. శతాబ్దాల కిందట కనకదాసు చెప్పిన తత్వాలు నేటి సమాజానికి చక్కగా వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. కనక జయంతిని పురస్కరించుకుని ప్రారంభించిన సద్భావన జ్యోతి యాత్ర వాహనం కాగినెలె, హావేరి, రాణి బెన్నూరు, హరిహర, దావణగెరె, శివమొగ్గ, భద్రా వతి, తరికెరె, బీరూరు, కడూరు, అరసికెరె, హాసన, సకలేశపుర, మంగళూరు మార్గాల్లో నవం బరు ఆరవ తేదీకు ఉడుపికి చేరుతుందని రథయాత్ర సమితి అధ్యక్షుడు ఓం శ్రీకృష్ణమూర్తి తెలిపారు.

# నకిలీ విత్తన సంస్థపై చర్యలు తీసుకోవాలి



జైనథ్ : రైతులకు కింగ్ నకిలీ విత్తనాలను అంటగట్టిన విత్తన సంస్థ ప్రతినిధులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులకు వెంటనే పరిహారం అందించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత డిమాండ్ చేశారు. జైనథ్ మండలంలోని కాన్ప మేడిగూడలో గుమ్మడి దేవన్న, గోపతి నర్సింగు, మోటపలుకుల రవి అనే రైతుల పత్తి క్షేత్రాలను ఆమె తిరిగి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 11 వేల బ్యాగులు కింగ్ నకిలీ విత్తనాలు వేసుకొని రైతులు మోసపోయారన్నారు. పంట బాగా వస్తుందని చెబితే రైతులు విత్తనాలను కొనుగోలు చేశారని, కంపెనీ ప్రతినిధులు చెప్పినట్లే పంట ఏపుగా పెరిగిందని ఎకరానికి రూ.30 వేలు ఖర్చు చేసి అవసరం మేరకు మందులను, ఎరువులను వాడారన్నారు. పూత, కాత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారని పేర్కొన్నారు. ఎకరానికి రెండు క్వింటాళ్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులంతా కలిసి ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధులు రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు అంటగట్టారని ధ్వజమెత్తారు. మోటపలుకుల రవి అనే రైతు 28 ఎకరాలు కౌలు తీసుకొని పత్తి పంట వేశాడన్నారు. సుమారు రూ.8 లక్షల వరకు నష్టపోయాడని చెప్పారు. గ్రామమంతా ఇదే పరిస్తితి నెలకొందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేతో నకిలీ విత్తనాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చింపజేస్తామని పేర్కొన్నారు. రైతులెవరూ అధైర్యపడవద్దని సూచించారు. కోర్టుకు వెళ్లైనా సరే.. రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్‌రావ్, రంగినేని సతీష్‌రావ్, గాజుల సంజయ్, కౌడాల నారాయణ, భూమన్నయాదవ్, వినోద్, జి.నారాయణ, చాంద సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం

శాంతినగర్ : భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం.. నిరంకుశత్వాన్ని నిలువరిద్దాం అంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. ఆదిలాబాద జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం నుంచి తెలంగాణ చౌక్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు బండారి రవికుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ లోపభూయిష్ట పాలనపై ప్రశ్నిస్తున్న గొంతులను అణచివేయడం అన్యాయమన్నారు. దానిపై నిరసిస్తున్న మేధావులు, సామాజిక నాయకులు, పాత్రికేయులపై దాడులు జరుగుతుండటంతో భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోతోందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. ప్రజలు, మేధావులు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు వీటిపై దృష్టిసారించి రానున్న ఎన్నికల్లో ఇటువంటి పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.

కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు బండిదత్తాత్రి, లంకారాఘవులు (సీపీఎం), దర్శనాల మల్లేష్(సీఐటీయూ), ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎ.వెంకట్, అశోక్(యూటీఎఫ్), విద్యార్థి సంఘాల నాయకులు అన్నమొల్ల కిరణ్, సిర్ర దేవేందర్, బి.రాహుల్, గంగాధర్, రాజు, సీపీఐ జిల్లా నాయకులు అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎస్పీసీ అవతరణ, అవగాహన

ఉట్నూరు : స్టూడెంట్ పోలీసు క్యాడెట్ (ఎస్పీసీ) అనేది పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందిస్తోందని డీఎస్పీ చంద్రప్రభు స్పష్టం చేశారు. ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో ఎస్పీసీ అవతరణ, అవగాహన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సీఐ గణపత్ జాదవ్, ఎస్సై మంగిలాల్, జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్, సర్పంచి బొంత ఆశారెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవిసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా అందులో ప్రతిభ కనబర్చిన 22 మంది విద్యార్థినులు, 22 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులకు కుటుంబాన్ని, దేశాన్ని గౌరవించడంతోపాటు చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అంతేకాకుండా ప్రత్యేకమైన ఖాకీ దుస్తులను అందజేస్తామన్నారు. నిష్ణాతులైన వ్యాయామ ఉపాధ్యాయులతో క్షేత్రస్థాయి శిక్షణ కల్పిస్తామన్నారు. చిన్న వయస్సులోనే జాతీయతా భావం, దేశ సమైక్యత, శాంతి, సామరస్యతను, సామాజిక అంశాలపై చైతన్యపరుస్తామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్పీసీ విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదోతరగతి పరీక్షలకు ఎస్పీసీ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయిస్తారన్నారు. ఎస్పీసీ గురించి విద్యార్థులకు బోధనతోపాటు క్షేత్రస్థాయిలో శిక్షణలు, శిబిరాలను ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కార్యాలయంలో కార్తీక దీపోత్సవం

భువనగిరి : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని భాజపా జిల్లా కార్యాలయంలో మహిళా మోర్చా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దిపోత్సవాన్ని నిర్వహించారు. పూలతో ముగ్గువేసి వాటి మధ్య ప్రమిదలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు సంగీతరెడ్డి మాట్లాడుతూ శివుడికి ప్రీతికరమైన ఈ మాసంలో దీపోత్సవానికి ఎంతో విశిష్టత ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాడ మంజుల, మున్సిపల్ కౌన్సిలర్లు పట్నం రోజా, చిట్టిపోలు సువర్ణ, మహిళా మోర్చా నాయకురాలు, సంగీత, సురేక, నీరజ, పారిజాత, సుజాత పాల్గొన్నారు

## పత్తికి రూ.8 వేలు గిట్టుబాటు ధర చెల్లించాలి

### ఎన్డీ అజ్ఞాత దళ ప్రాంతీయ కార్యదర్శి మధు డిమాండ్

ఖమ్మం : రైతులు పండించిన పత్తికి రూ.8 వేలు గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, అజ్ఞాత దళ ప్రాంతీయ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని జిల్లా న్యాయస్థానానికి హాజరైన ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. సీసీఐ అధికారులు వెంటనే రంగంలోని దిగి పత్తిని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆచార్య సాయిబాబాపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి శారీరకంగా, మానసికంగా హింసించడం, ఇబ్బందులు పెట్టడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఆయనపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్‌కు పాల్పడటం నేరం



ఖమ్మం : ర్యాగింగ్ హేయమైనదని, ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయసేవా సంస్థ న్యాయమూర్తి వినోద్‌కుమార్ అన్నారు. న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బొమ్మా ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ర్యాగింగ్‌కు ఆ చర్యలను బట్టి ఆరు నెలల నుంచి జీవిత ఖైదు శిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థి ధ్రువపత్రంపై ఆ విషయం ముద్రిస్తారని అతడిని ఇతర ఏ కళాశాలలో చేర్చుకోరన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడబోమని విద్యార్థులు కళాశాలలో చేరేటప్పుడే అంగీకారపత్రం ఇవ్వాలన్నారు. న్యాయసేవా సంస్థ అవిర్భావం వాటి విధులను వివరించారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కార ప్రాధాన్యత అవశ్యకతను వివరించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలకార్మిక నిరోధక, నియంత్రక చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బొమ్మా రాజేశ్వరరావు, వైస్‌ఛైర్మన్ సత్యప్రసాద్, ప్రిన్సిపల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



అమరచింత : అమరచింత మండల కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తిరుపతి జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన)లో భాగంగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నాడు. జీవశాస్త్రం ఉపాధ్యాయుడు బషీర్‌అహ్మద్ పర్యవేక్షణలో ఏడో తరగతికి చెందిన తిరుపతి సైన్స్ పోటీల్లో పాల్గొని కిట్‌ను ప్రదర్శించాడు. దృష్టిలోపం గల విద్యార్థులు సులభంగా చదవడం ఎలా అనే అంశంపై కిట్ తయారు చేసి ప్రదర్శించినట్లు తెలిపారు. డిసెంబరు మాసంలో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి వైజ్ఞానిక మేళాకు హాజరవుతున్నట్లు చెప్పారు. బహుమతి, ప్రశంసా పత్రంను అధికారులు కృష్ణవేణి, చాంద్‌పాషా అందజేశారు.

సల్లోనిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతికి చెందిన రమ్య రాష్ట్రస్థాయి చిన్నపిల్లల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలో అభినందనలు అందుకున్నారు. 29, 30 తేదీల్లో రాజధానిలో నిర్వహించిన ప్రదర్శనలో ఆమె అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధులపై ఇచ్చిన ప్రదర్శనను ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ చాంద్‌పాషా అభినందించారు. విద్యార్థి రమ్యను, ఉపాధ్యాయురాలు వసుంధరను ఆయన అభినందించి ప్రశంసపత్రాన్ని ఇచ్చారు. ప్రతిభ చూపిన చిన్నారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

*దీర్ఘకాలంగా అపరిష్కృత సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని టీసెర్ఫ్ ఐకాస అధ్యక్షుడు దుర్గారావు అన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సెర్ఫ్ హెచ్.ఆర్ ఉద్యోగులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ముందుగా వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ, డీఆర్‌డీవో జగత్‌కుమార్‌రెడ్డికి తన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.*

## తెదేపాకు జగపతి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక

మెదక్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బట్టి జగపతి పార్టీ పదవులకు రాజీనామా చేశారు. 1985 తెదేపాలో చేరిన ఆయన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 1991లో ఉమ్మడి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా, మూడుసార్లు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో ప్రజారాజ్యం తరపున, 2014లో తెదేపా తరపున మెదక్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఓటమి చెందారు. ప్రరాపా అనంతరం కాంగ్రెస్, వైకాపాలో చేరి, ఆ తర్వాత 2014 మున్సిపల్ ఎన్నికల ముందు తిరిగి సొంతగూడు తెదేపాలో చేరారు. ప్రస్తుతం తెదేపా మెదక్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.ఇటీవల ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. తెదేపాకు కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న నేపథ్యంలో బట్టి జగపతి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్ష, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవులకు రాజీనామా చేశారు. హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వెంట దిల్లీలో రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నాం

### కాంగ్రెస్ గూటికి సోయం బాపురావు?

బోథ్ : తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సోయం బాపురావ్ కాంగ్రెస్ గూటికి చేరనున్నట్లు సమాచారం. ఈమేరకు ఆయన తన వర్గీయులతో కలిసి హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిసింది. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి కుంతియ, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సమక్షంలో రేవంత్‌రెడ్డితో పాటు ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారు.

## ఉపకార వేతనాల బకాయిలు విడుదల చేయాలి

నారాయణపేట : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్ పేర్కొన్నారు. సోమవారం పేటలోని అంబేడ్కర్ కళా భవన్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య వక్తలుగా పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ హాజరయ్యారు. కాశీనాథ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడేళ్లవుతున్నా నేటికి విద్యావ్యవస్థ గాడిన పడలేదన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలు అనే పేరుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఉపకార వేతనాలు, రీయంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లిస్తామని పాలకులు చెప్పినా నేటికి చెల్లించలేదని అన్నారు. అనంతరం పీడీఎస్‌యూ ప్రాంతీయ కమిటీని ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయకార్యదర్శి సాయి కుమార్, ప్రాంతీయ అధ్యక్షుడు రాంరెడ్డి, మహేష్, గణేశ్, నరేష్, వసంత, నవిత, బాల్‌రాజ్, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నిరసన ప్రదర్శన

భువనగిరి : దేశవ్యాప్తంగా అభ్యుదయవాదులపై మతోన్మాద శక్తుల దాడులు, కేంద్ర ప్రభుత్వం పేదలపై మోపుతున్న భారాన్ని నిరసిస్తూ వామపక్ష, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జాతీయ ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు వర్తక సంఘం భవనం నుంచి బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన చేపట్టారు. ఇటీవల కాలంలో అభ్యుదయవాదులపై దాడులు పెరిగాయని సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దోషులను పట్టుకుని శిక్షించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, వివిధ సంఘాల నాయకులు కల్లూరి మల్లేశం, బట్టు రామచంద్రయ్య, ఏశాల అశోక్, దాసరి పాండు, దయ్యాల నర్సింహ, బాలరాజు, ఇమ్రాన్, శ్రీనివాస్, బాబూరావు, మాయ కృష్ణ, భట్టుపల్లి అనురాధ, రేష్మా, అరుణ పాల్గొన్నారు.

## ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

### రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



పెద్దశంకరంపేట: రాష్ట్రంలోని అన్ని ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దశంకరంపేటలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.వెయ్యి కోట్లతో యాదాద్రిని, వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయాన్ని రూ.400 కోట్లతో అభివృద్ధి చేసేందుకు సీఎం నిర్ణయించారని, అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దూపదీప నైవేద్యం కింద రూ.6 వేలు, అర్చకులకు సైతం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇచ్చేలా సీఎం అంగీకరించారన్నారు. వచ్చే డిసెంబరు 1 నుంచి వారికి జీతభత్యాలు చెల్లించనున్నట్లు వెల్లడించారు. కొప్పోల్ ఆలయం అభివృద్ధి చెందాలంటే ఎండోమెంట్ పరిధిలోకి రావడం అవసరమని మంత్రి పేర్కొన్నారు. దీనిపై ఉన్న కోర్టు స్టేను విరమింపజేసి దేవాదాయశాఖలోని తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని, ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం కొత్తపేట వద్ద ఏర్పాటు చేసిన ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. దళారులకు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రైతేరాజును చేసేవిధంగా సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎంపీపీ రాయిని సంగమేశ్వర్, రాష్ట్రగీతాపారిశ్రామిక సంస్థ మాజీ ఛైర్మన్ రామాగౌడ్, సర్పంచిలు విజయరామరాజు, జంగం శ్రీనివాస్, దుర్గమ్మ, రైతు సమితి మండల సమన్వయకర్త సురేశ్‌గౌడ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా వాటా తేల్చాలి

### పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి



కందనూలు : ఉమ్మడి జిల్లా గుండా ప్రవాహిస్తున్న కృష్ణా నది జలాల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా వాటాను ప్రభుత్వం తేల్చి, ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్‌లోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో పాలమూరు అధ్యయన వేదిక కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాఘవాచారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు బచావత్ ట్రిబ్యునల్, పాలకులు కృష్ణా జలాల కేటాయింపు విషయంలో ఈ ప్రాంతా ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రకటించిన జలదృశ్యం కార్యక్రమంలోనూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు నీటి కేటాయింపు విషయంలో సరైన స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయ ఐక్య కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే కొలువులకు కొట్లాట కార్యక్రమానికి పాలమూరు అధ్యయన వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. అదేవిధంగా నవంబరు 5న వనపర్తి జిల్లాలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కర్ణాటక సమాజ పరిణామంలో ప్రముఖ పాత్రికేయురాలు గౌరీలంకేశ్‌పాత్ర, రోహింగ్యాలు- మానవీయ దృక్పథం అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ అవగాహన సదస్సుకు ఆచార్య నగరి బాబయ్య, ఆచార్య పద్మజాషా, ఆచార్య డి.నర్సింహారెడ్డి, ఆచార్య హరగోపాల్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. వంబర్ 19న హైదరాబాద్‌లోలోని మొక్షగుండం విశ్వేశ్వరయ్య సమావేశ మందిరంలో రాష్ట్రంలో కృష్ణా జలాల పునఃపంపిణీ అనే అంశంపై నిర్వహించే అన్ని సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈపాలమూరు అధ్యయన వేదిక కార్యవర్గ సభ్యులు శంకర్, డీటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### మిషన్ కాకతీయ సక్సెస్

మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణ సత్ఫలితాలను ఇచ్చిందనేది మొదటి దశపై నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీస్ (నాబ్కాన్స్) అధ్యయనంలో వెల్లడికావడం సంతృప్తినిస్తున్నది. మిషన్ కాకతీయ వ్యవసాయాన్ని పండుగగా మార్చి పల్లెల్లో వెలుగులను నింపడమనేది చెరువులను పునరుద్ధరించిన గ్రామాల ప్రజల స్వీయానుభవం. అయినప్పటికీ కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ఏదైనా విశ్వసనీయ సంస్థ చేత క్షేత్రస్థాయి అధ్యయనం సాగించి వాస్తవాలు వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ మిగతా దశలను కూడా మరింత ఉత్సాహంగా సాగించడానికి ఈ అధ్యయన ఫలితాలు స్ఫూర్తినిస్తున్నాయి. నాబ్కాన్ బృందం తెలంగాణవ్యాప్తంగా భిన్న ప్రాంతాలలో మచ్చుకు కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకొని అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో వెల్లడైన అంశాలను పరిశీలిస్తే మిషన్ కాకతీయ విజయవంతమైందని స్పష్టంగా తెలుస్తుంది. చెరువుల పునరుద్ధరణ జరిగిన గ్రామాలలో ఆయకట్టు గణనీయంగా పెరిగింది. ఆయా గ్రామాలలో భూగర్భ జల మట్టం కూడా పెరిగింది. ప్రజలు చొరవ తీసుకొని స్వయంగా పూడిక మట్టిని తరలించుకపోయి పొలాల్లో చల్లుకున్నారు. దీనివల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గడమే కాకుండా పంట దిగుబడి పెరిగింది. చెరువుల పునరుద్ధరణ జరిగిన గ్రామాలలో ప్రజల సామాజిక- ఆర్థికాభివృద్ధి గణనీయమైన రీతిలో చోటు చేసుకుందని కూడా ఈ అధ్యయనంలో వెల్లడైంది. వర్షపు నీటిని ఒడిసిపట్టుకొని నిలువ చేసుకొని పొలాలకు మళ్ళించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రశంసనీయమైన, పర్యావరణహితమైన నీటి విధానం. తెలంగాణలో శతాబ్దాలుగా అమలులో ఉన్న ఈ చెరువుల వ్యవస్థ పరాయిపాలనలో విధ్వంసానికి గురైంది. దీనిని మళ్ళా తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించడం వల్ల పల్లెల్లో పచ్చదనం వెల్లివిరుస్తున్నది. ముంజేతి కంకణానికి అద్దమెందుకు అన్నట్టు చెరువుల పునరుద్ధరణ సత్ఫలితాలను ఇచ్చిందని గుర్తించడానికి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలను పరికించినా తెలిసిపోతుంది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పునరుద్ధరణ జరిగిన జలాశయాలు నిండు కుండల్లా తొణికిసలాడుతున్నాయి. వేసవిలోనూ చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. తెలంగాణలో చేపట్టిన ఈ ప్రాజెక్టు పట్ల దేశ విదేశాలలో అత్యంత ఆసక్తి వ్యక్తమవుతున్నది. ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర జల వనరుల సంఘం సీఈ స్వయంగా ప్రశంసించారు. ఈ పథకాన్ని ఆదర్శంగా తీసుకొని దేశమంతటా అమలు చేయాలని కేంద్ర జలవనరు ల శాఖ మంత్రి ఆదేశాల మేరకు సీడబ్ల్యుసీ బృం దం తెలంగాణను సందర్శించింది. వివిధ రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లు దీనిని సబ్ కా వికాస్ మిషన్ అని శ్లాఘించారు. వాటర్ మాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన మెగసెసె అవార్డు గ్రహీత రాజేం ద్ర సింగ్ తెలంగాణకు చేరుకొని ఒక చెరువు గట్టుమీద తన పుట్టిన రోజును గడుపడం సాధారణ విషయం కాదు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తూనే, చెరువుల పరిరక్షణ విషయంలో నాబ్కాన్స్ ఇచ్చిన సూచనలను పరిశీలించవలసి ఉన్నది. సాధించిన విజయాన్ని సుస్థిరం చేసుకోవాలె. చెరువుల పునరుద్ధరణ ఫలితా న్ని అనుభవిస్తున్న గ్రామీణులు వాటి పరిరక్షణ కూడా తమ బాధ్యత అని గుర్తించాలె. చెరువు నీటిని పొదుపుగా వాడుకోవాలె. నీటి నిలువలను గమనించుకుంటూ తదనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలె. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తూనే, మార్కెట్‌ను గమనించడం అలవరుచుకోవాలె. ఆధునిక వ్యవసాయ విధానాలు, ఉత్పత్తి, నిలువ, మార్కెటింగ్ మొదలైన వివిధ దశలలో ప్రభుత్వం ఇస్తున్న సూచనలను గమనంలోకి తీసుకోవాలె. పూర్వం చెరువుల మరమ్మతులలో, పరిరక్షణలో సర్కారుతో పాటు, ప్రజల భాగస్వామ్యం కూడా ఉండేది. చెరువు కట్ట తెగితే అప్పటికప్పుడు రైతులు ముందుకు వచ్చి మరమ్మతు చేసుకునేవారు. మళ్ళా అదే చొరవను కనబరుచాలె. ఇప్పుడు కూడా చెరువుల పూడిక తీసేకొద్దీ ప్రజ లు స్వయంగా మట్టిని తరలించుకపోయి తమ పొల్లాల్లో పోసుకుంటున్నారు. ఒక్క పూడిక మట్టి విషయంలోనే కాదు, మొత్తం చెరువుల సంరక్షణ తమ బాధ్యత అని గుర్తించాలె. ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం శాసనసభలో హరితహారం పథకం విషయమై మాట్లాడుతూ గ్రామాలు క్రియాశీలంగా మారే వరకు మార్పు రాదని చెప్పడం గమనార్హం. ప్రజలు చైతన్యవంతమై సద్వినియోగం చేసుకోనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టి, ఎన్ని నిధులు ఇచ్చినా ప్రయోజనం ఉండదు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నా ప్రజలే ముందుకు రావాలె.

## బీజేపీకి ఝలక్.. వద్దంటే వదిలేయండి!



ముంబై : సంకీర్ణ ప్రభుత్వంలో ఉంటారో వెళ్తారో తేల్చుకోండి అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ విసిరిన సవాలుకు మిత్రపక్షం శివసేన ఘాటుగా బదులిచ్చింది. మాతో పొత్తు వద్దనుకుంటే నిరభ్యంతరంగా వదిలేయండి అని సేన తన అధికారిక పత్రిక సామ్నాలో పేర్కొంది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లోపే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందన్న వార్తల నేపథ్యంలో బీజేపీ-సేన మైత్రికి తెరపడే అవకాశాలున్నట్లు ఊహాగానలు వినిపిస్తున్నాయి. వాటికి తగ్గట్లే నేతల విమర్శలు కూడా శృతిమించాయి.

త్వరలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ? : గతవారం ఓ కార్యక్రమంలో సీఎం ఫడ్నవిస్ మాట్లాడుతూ.. భాగస్వామిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయాలపై ఎడతెగని విమర్శలు గుప్పించడం శివసేనకు తగదని, సంకీర్ణప్రభు త్వంలో ఉండాలో బయటికి వెళ్లాలో ఉద్ధవ్ ఠాక్రే నిర్ణయించుకోవాలని వ్యాఖ్యానించారు. అంతకు ముందోసారి.. శీతాకాల సమావేశాల్లోపే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ జరగొచ్చని సీఎం అన్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం, ఇటీవలే కాంగ్రెస్ నుంచి బయటికొచ్చిన నారాయణ రాణేకు ఫడ్నవిస్ తన కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్లు సమాచారం.

బీజేపీ మా సైద్ధాంతిక శత్రువు : సందర్భం చిక్కినప్పుడల్లా బీజేపీపైనా, ప్రధాని మోదీపైనా సెటైర్లు వేస్తోన్న శివసేన ఎంపీ సంజయ్ రౌత్.. సోమవారం కూడా అదేపని చేశారు. శివసేనకు బీజేపీ సైద్ధాంతిక శత్రువని, కేవలం ప్రభుత్వం నడవటం కోసమే తాము మద్దతు ఇచ్చామని అన్నారు. అంతకుముందు ఆయన.. మోదీ ప్రభ తగ్గిపోయిందని, రాహుల్ గాంధీయే దేశాన్ని నడిపించగల నాయకుడని చేసిన వ్యాఖ్యలు సేన-బీజేపీల మధ్య చిచ్చుకు కారణమయ్యాయి. రౌత్‌కు కౌంటర్‌గా సీఎం ఫడ్నవిస్ సవాలు చేస్తే, ఇప్పుడు ఫడ్నవిస్‌కు సేన ఘాటు సమాధానమిచ్చింది.

## ఢిల్లీ విమాన ప్రయాణికులకు ముఖ్య గమనిక....



ఢిల్లీ : ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక అంటూ ఓ ప్రకటన చేశారు. వచ్చే నెల (నవంబరు) 7 నుంచి మూడురోజుల పాటు ఢిల్లీ విమానాశ్రయంలోని మూడు రన్ వేలకు మరమ్మతులు చేపడుతున్నందున 30 శాతం విమానసర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానాశ్రయ అధికారులు చెప్పారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో గంటకు 67 విమానాలు వచ్చిపోతుంటాయి. కాని మూడు రన్ వేలకు మరమ్మతులు చేపడుతున్నందు వల్ల గంటకు వచ్చి పోయే విమానాల సంఖ్యను 45కు తగ్గించామని అధికారులు పేర్కొన్నారు. నవంబరు 7 నుంచి 10వతేదీ వరకు దాదాపు 300 విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ఈ విషయాన్ని ఢిల్లీకి వచ్చి పోయే విమాన ప్రయాణికులు గమనించాలని విమానాశ్రయ అధికారులు కోరారు. విమానాశ్రయంలో మరమ్మతు పనుల వల్ల కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశామని ఇండిగో, స్పైస్ జెట్ ఎయిర్ వేస్ లు ఇప్పటికే ప్రకటించాయి.

## ఉ.కొరియా చేతికి కిమ్ మర్డర్‌ప్లాన్..!
### ద.కొరియా నావికదళ గుట్టు హ్యాక్



సియోల్: ఉత్తరకొరియా గత ఏడాది చేసిన ఓ భారీ సైబర్ దాడి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. దక్షిణ కొరియాకు చెందిన కీలక రహస్యాలను ఈ దాడిలో ఉ.కొరియా చేజిక్కించుకుంది.

వీటిలో కిమ్ మర్డర్ ప్లాన్ కూడా ఉన్నట్లు సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ తన కథనంలో పేర్కొంది. వీటితో పాటు దక్షిణ కొరియా యుద్ధనౌకల బ్లూప్రింట్లు ఉత్తరకొరియా చేతికి చిక్కాయి. ప్రపంచంలోనే అతిపెద్ద నౌకల నిర్మాణ కంపెనీ డేవూ షిప్ బిల్డింగ్, మారియన్ ఇంజినీరింగ్‌లకు చెందిన 40,000 పత్రాలు ఉ.కొరియా చేజిక్కించుకుంది. వీటిల్లో అత్యంత కీలకమైన 60 పత్రాలు కూడా ఉన్నాయి.

దక్షిణ కొరియాకు చెందిన పలు కీలక యుద్ధనౌకల నిర్మాణ సాంకేతికత, బ్లూప్రింట్లు, ఆయుధ వ్యవస్థ, నౌకలు, సబ్‌మెరైన్లకు సంబంధించి ఆవిష్కరించిన అధునాతన పరిజ్ఞానాన్ని ఉత్తర కొరియా హ్యాక్ చేసింది. ఉత్తర కొరియా క్షిపణులతో తొలుత దాడి చేస్తే ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేసే ప్రణాళిక కూడా వీటిల్లో ఉంది.

**కిమ్ హత్య పథకం కూడా..!**

ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌ను మట్టుబెట్టడానికి అమెరికా- దక్షిణ కొరియాలు వేసిన ప్లాన్ కూడా హ్యాక్ ద్వారా లభించిన పత్రాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల దక్షిణ కొరియా నాయకుడు ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. ఉత్తరకొరియా హ్యాకర్లు తమ సైనిక ప్రణాళికలను కూడా దొంగిలించినట్లు సదరు నాయకుడు పేర్కొన్నారు. వీటిలో కిమ్‌ను మట్టుబెట్టే పథకం కూడా ఉందని తెలిపారు. మరోపక్క బ్రిటన్‌కు చెందిన నేషనల్ హెల్త్ సిస్టమ్‌పై ఉత్తరకొరియా హ్యాకర్లు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

**ఖండించిన ఉ.కొరియా**

ఈ హ్యాకింగ్ ఆరోపణలను ఉత్తరకొరియా ఖండించింది.

సైబర్ క్రైమ్ ఆరోపణల్లో తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. ఈ విషయాన్ని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది.

## కవి సమయం

### ఇబ్బందే

ఉన్నత చదువులు చదివేము-ఫలితం అంతంతే...?
కొందరు వరకే ఫలితం ఇంతంతే...
కమ్మరి శాల్లో సమ్మెట్టేద్దామంటే... పనిలేదు
మోపులు మోస్తామంటే... చేతారపని కరువే...
'కబలం' రెండు పూటలు కలిమేది?
సవ్యంగ పాలన విధానం విధులేవి?
ఓటులు రాజ్యం వ్యాపారం
ఆకాశం తాకిన ధరలే...
చూద్దాం ఎన్నాళ్ళో - బతికి నన్నాళ్ళు...
మారేదంది- ముందుంది
ఆ... జనాలతో నడుస్తుంది
సుభిక్ష పాలన అంటుంది
మత్తుకు (నిసానీరు) అలవాటు - కొందరంటు
అనారోగ్యాలుతో వారంటు- మందులు మింగుట కర్మంటు
శాస్త్రవేత్తలు విజ్ఞాననం - ఎన్నెన్నో విధాలు
ప్రపంచానికే వెలుగులు - వారి మార్గాలు
దేవతలంత ఎప్పుడు భారత పుడిమిన అడుగులు పెడతారు
భారత భూమికి మోక్షం పడుతుందంటాము
అమ్మ, నాన్న మాటలు తగ్గి
మమ్మీ, డాడి మాటలు పెరిగి
మాట, మాట ఫలుకులకు
ఆంగ్ల పదాలే జోరంటు
ఇదేమి తంటా...
మన తెలుగుభాష పోతుంది మన యింట

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

## పంచాంగం

మాసం : కార్తీక, ద్వాదశి మ.2.38;
ఉత్తరాభాద్ర తె.5.18; మ.వ.2.46ల 4.20

బుధవారం
01 -11-2017

**మేషం:** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **వృషభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం :** ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం :** బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం :** సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. **కన్య :** మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. **తుల :** ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. **వృశ్చికం :** నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వా సంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. **ధనుస్సు :** ంవ్యాపారాల్లో పోటీని తట్టు కుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం :** స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లబి స్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం :** వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం :** కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

## అయ్యప్ప చింతనతో...
## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపుతుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గాల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసుకునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసపోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవమానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు.

సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహా రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది.

అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు.

యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

# మత్స్యకారులను అడ్డుకున్న పోలీసులు



ఆత్మకూరు : జూరాల ప్రాజెక్టు ఎడమ విభాగంలోని హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లో చేపలు, చేపల వంటకాల విక్రయాలను నిలిపివేసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా వినతి పత్రం సమర్పించేందుకు వెళు తున్న మత్స్యకారులను పోలీసులు అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది. గుడిసెల వద్ద చేపలు, చేపల వంటకాలతో పాటు మద్యం విక్రయాలు కొనసాగుతుండడంతో ఆకతాయిల చేష్టలు పెరుగుతున్నాయని, సందర్శకులు ప్రమాదాల బారిన పడుతున్నారని నందిమళ్ల గ్రామానికి చెందిన కొందరు ఇటీవల జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేయడంతో చేపలు, చేపల వంటకాల విక్రయాలను నిలిపివేయించారు. దీంతో వారం రోజులుగా నందిమళ్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన మత్స్యకారులు, చేపల వంటకాలను తయారు చేసే వారు వ్యాపారాన్ని మానుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మత్స్యకారులు, చేపల వంటకాలు తయారు చేసే కుటుంబాలు నేరుగా సమస్యను జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలోని వివరించేం దుకు డీసీఎం వాహనాల్లో బయలుదేరారు. మత్స్యకారులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకోవడం వల్ల శాంతిభద్రతల సమస్య ఏర్పడే అవకాశం ఉంటుందని భావించిన అమరచింత ఎస్ఐ సత్యనారాయణరెడ్డి, ఆత్మకూర్ ఎస్ఐ సీహెచ్ రాజు ఖానాపూర్ స్టేజీ వద్ద డీసీఎం వాహనాలను అడ్డుకున్నారు.

కేవలం ప్రతినిధి బృందం సభ్యులు మాత్రమే వనపర్తి చేరుకొని ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించేందుకు అనుమతించనున్నామని పేర్కొనడంతో మత్స్యకారులు ఆందోళనకు దిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మధ్యాహ్నానికి పోలీసులే చొరవ తీసుకొని మత్స్యకార కుటుంబాలకు చెందిన కొంత మంది మహిళలు, సభ్యులను కలెక్టర్ కార్యాలయానికి తరలించేందుకు చర్యలు చేపట్టారు.

ఈ ఘటనలో న్యూ డెమోక్రసీ నాయకులు అరుణ్‌కుమార్‌తో పాటు ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, గ్రామ మత్స్యకారులు కుటుంబాలకు చెందిన వారు పాల్గొన్నారు.

# సమస్యల హోరు..నిరసనల జోరు

మెదక్ : పొలాల మీదుగా విద్యుత్తు హైటెన్షన్ తీగలు వేసి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని, వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచిల ఐక్యవేదిక, హెచ్‌టీ లైన్ల బాధితుల సంఘం ఆధ్వర్యంలో మెదక్‌లో ఆందోళన చేపట్టారు. జిల్లాలోని ఆయా మండలాల నుంచి బాధితులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్థానిక పిల్లల పార్కు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు మెడలో తాడును బిగించి ఇరువైపులా ఇద్దరు లాగుతూ ప్రదర్శన చేపట్టారు. అక్కడే ధర్నా చేశారు. ఈ సందర్భంగా సర్పంచిల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ మాట్లాడుతూ.. జిల్లాలోని పలు మండలాల్లో పొలాల మీదుగా 765 కేవీ, 400 కేవీ విద్యుత్తు తీగలు వేస్తున్నారని, అయితే ఇంతవరకు సంబంధిత టవర్ల యాజమాన్యాలు రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించడం లేదని, ఈ విషయమై పాలనాధికారి ఉత్తర్వులు జారీ చేసినా, ఆయా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈక్రమంలో కలెక్టరేట్‌లో ధర్నా చేపట్టి పాలనాధికారి తమ దగ్గరకు వచ్చి వినతిపత్రం స్వీకరించాలని వారు పట్టుబట్టారు. పది మంది ఆందోళనకారులకు మాత్రమే అవకాశం కల్పిస్తామని పోలీసులు చెప్పగా అందుకు ససేమిరా అన్నారు. ఛాంబర్ వద్దకు ఆందోళనకారులు వెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో పాపన్నపేట మండలం కొడపాకకు చెందిన రైతు మంగలి వెంకటేశం అక్కడే ఉన్న చెట్టుకు తాడుతో ఉరేసుకునేందుకు యత్నించగా తోటివారు అడ్డుకున్నారు. పాలనాధికారి బయటకు రాకపోవడంతో ఆందోళనకారులు వినతిపత్రాన్ని దహనం చేశారు. అనంతరం ఇన్‌ఛార్జి డీఆర్వో రాములుకు వినతిపత్రం అందజేశారు. హెచ్‌టీలైన్ల బాధితుల సంఘం నాయకులు అంజయ్య, సత్తయ్య, రాజయ్య, బసప్ప, ప్రభు, దుర్గయ్య, ఐకాస నాయకులు దూడ యాదేశ్వర్ పాల్గొన్నారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలని..: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకసంఘం బాధ్యులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ.. 18 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చారని తెలిపారు. రిజర్వేషన్లు లేక అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని వాపోయారు. ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 20 శాతానికి పెంచి ఇప్పుడున్న వారికి నష్టం కలుగకుండా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. ధర్నా అనంతరం ఇన్‌ఛార్జి డీఆర్వో రాములకు వినతిపత్రం అందజేశారు. ఉపేందర్, విజయ్, సంగుస్వామి, వెంకటి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫెలోషిప్ పురస్కారానికి ఎంపిక



బీబీనగర్ : భారతీయ దళిత సాహిత్య అకాడమీ వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వారికి జాతీయ స్థాయిలో అందించే డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు బీబీనగర్ మండలం రామునిగుండ్లతండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల రాజశేఖర్‌గౌడ్ ఎంపికైనట్లు అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, దక్షిణ భారత ప్రచార కార్యదర్శి జితేందర్ మను తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిక పత్రాన్ని రాజశేఖర్‌కు అందజేశారు. కవి, రచయితగా రాజశేఖర్ చేసిన సేవలను గుర్తించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రకటించిందని తెలిపారు. డిసెంబర్ 9, 10 తేదీల్లో దిల్లీలో జరిగే 33వ దళిత రచయితల సదస్సులో జాతీయ అధ్యక్షుడు సుమనాక్షర్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా రాజశేఖర్ ఈ పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు. బీబీనగర్ మండలం గూడూరుకు చెందిన రాజశేఖర్‌గౌడ్‌ను పురస్కారం వరించడంపై ఎంపీపీ గోలి ప్రణీత, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, ఇసారపు అచ్చయ్యగౌడ్ అభినందించారు.

# మతోన్మాద దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

కామారెడ్డి : దేశంలో వామపక్ష పార్టీలపై భాజపా, ఆర్ఎస్ఎస్ మతోన్మాద దాడులకు నిరసనగా జిల్లాకేంద్రంలో ఆయా పక్షాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. దీనిని అన్ని పక్షాలు ఖండించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దశరథ్, జిల్లా అధ్యక్షుడు ఎస్ఆర్ శేఖర్, సీపీఐ జిల్లా నాయకుడు బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం, నాయకులు రాజనర్సు, అరుణ్, వెంకట్ ప్రభాకర్, భాస్కరాచారి, గంగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలి

చౌటుప్పల్ : సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు కోరారు. చౌటుప్పల్‌లో జరిగిన సీపీఎం పట్టణ శాఖ 12వ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు చాలా వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం యువతకు 2 కోట్ల ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించాయని గుర్తు చేశారు. హామీలు అమలు చేయలేదనే విషయంలో ప్రజలకు సమాధానం చెప్పలేక మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దళితులపై, మేధావులపై, రచయితలపై దాడులు, హత్యలు చేసి సమస్యను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి, పేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లు, కేజీ టు పీజీ విద్య లాంటి హామీలు ఎక్కడ అమయ్యాయని ప్రశ్నించారు. పాలకులిచ్చిన హామీల అమలు కోసం ఎక్కడికక్కడ పోరాటాలు చేయాలని కోరారు. మహాసభకు సీపీఎం నాయకులు ఎండి పాషా, అవ్వారు రామేశ్వరి, చింతల భూపాల్‌రెడ్డి, అంజయ్య, అరుణ, కృష్ణారెడ్డి, నర్సింహ, స్వామి, శ్రీశైలం, లక్ష్మయ్య, వెంకటేశ్, అరుణ్‌కుమార్, కరుణాకర్, విప్లవకుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచ పోలీసు క్రీడలకు కమిషనరేట్ పీసీలు

ఇందూరు : నవంబరు ఒకటో తేదీ నుంచి యూఏఈలోని అబుదాబిలో జరగనున్న ప్రపంచ పోలీసు క్రీడలకు కమిషనరేట్ నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. స్విమ్మింగ్ విభాగంలో కమిషనరేట్ నుంచి పోలీసు క్రీడాకారులు నవాతే శ్రీనివాస్, ఎమ్‌డీ అప్సర్ ప్రాతినిథ్యం వహించనున్నారు. ఈ మేరకు శ్రీనివాస్, అప్సర్‌లు సోమవారం సీపీ కార్తికేయను ఆయన ఛాంబర్‌లో కలిశారు. కాగా వీరిద్దరిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు. కమిషనరేట్ నుంచి ప్రపంచ పోలీసు క్రీడలకు ఎంపిక కావటం చాలా గొప్ప విషయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలోను సత్తా చాటి దేశానికి, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపుతీసుకరావాలన్నారు. క్రీడల్లో రాణించే పోలీసు సిబ్బందికి ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహకాన్ని అందిస్తుందని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి –సీపీ ఇక్బాల్



ఖమ్మం : ప్రజా ఫిర్యాదులపై విచారణ జరిపి సత్వర పరిష్కారం చూపాలని ఖమ్మం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను సీపీ ఇక్బాల్‌కు సమర్పించారు. వాటిని పరిశీలించిన సీపీ సంబంధిత పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో మాట్లాడి తక్షణమే విచారణ జరపాలని సూచించారు.

ప్రేమ పేరుతో వేధిస్తూ తన కుమారై ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం గ్రామీణ మండలానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.

కుటుంబ అవసరాలకు తన వద్ద రూ.2 లక్షలు అప్పుగా తీసుకున్న ఓ వ్యక్తి తిరిగి చెలించమని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఖానాపురం హవేలీ పోలీసుస్టేషన్ పరిధికి చెందిన ఒకరు విన్నవించారు.

నాణ్యత లేని విత్తనాలు విక్రయించి తనను మోసగించిన విత్తన కంపెనీ యజమాని, ఉద్యోగులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సత్తుపల్లికి చెందిన ఓ రైతు ఫిర్యాదు చేశారు.

తను, తన పెద్ద కుమారుడిపై దాడి చేసిన చిన్నకుమారుడు, కోడలుపై చర్య తీసుకోవాలని సాయిప్రభాత్ నగర్‌కు చెందిన ఓ తల్లి సీపీని కలిశారు.

తన తండ్రి మరో మహిళను వివాహం చేసుకొని తన పోషణ, విద్యా బాధ్యతలను పట్టించుకోవడం లేదని.. అడిగినందుకు తనపై తాత, బాబాయిలతో కలిసి దాడులు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని తిరుమలాయపాలెంకు చెందిన ఓ విద్యార్థి ఫిర్యాదు చేశాడు.

తనకు సంపూర్ణ హక్కులు కలిగి ఉన్న భూమిని కొందరు ఆక్రమించారని వారిపై చర్యలు తీసుకోవాలని ఓ వ్యక్తి సీపీకి విన్నవించారు.

# అన్నదాత ఆగ్రహజ్వాల

హైదరాబాద్ : అన్నదాతల ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. చేతికందిన పత్తి పంటను గులాబీ పురుగు నాశనం చేస్తుంటే.. అసహనంతో పత్తికర్రలను, కాయలను కాలబెట్టారు. పాలనాప్రాంగణం సాక్షిగా తమ అసహనం వ్యక్తం చేశారు బేల మండలం సాంగిడి గ్రామ రైతులు. ప్రజావాణి విభాగంలో తమ సమస్యను పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో చెట్టుకు 50 కాయలు ఉన్నాయని, వాటిని పరిశీలిస్తే గులాబీ పురుగు సోకి చెదలు పట్టిందంటూ పాలనాధికారికి తమవెంట తెచ్చిన పత్తికర్రలను, కాయలను చూపించారు. ఎకరానికి రూ. 50 వేల పెట్టుబడి పెట్టామని, పంట చేతికొచ్చే సమయంలో తమ పరిస్థితి గులాబీ తెగులు ఉధృతితో దయనీయంగా మారిందని బాధిత రైతులు విలాస్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకర్లు బీమా ప్రీమియం మినహాయించుకున్నారని, పురుగు సోకి పంట నష్టమైతే బీమా వర్తించదని అధికారులు చెబుతున్నారని తెలిపారు. అక్కడే ఉన్న జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారిని పాలనాధికారి పిలిపించగా ఈ పరిస్థితిలో బీమా పరిహారం రాదని స్పష్టం చేశారు. ప్రభుత్వమే అదుకునేలా ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందేలా చూడాలని పాలనాధికారికి విన్నవించారు. ప్రభుత్వానికి తగు విధంగా నివేదిక పంపుతామని ఆయన భరోసానిచ్చారు. పాలనాధికారిని కలసి వచ్చిన రైతులు పాలనాప్రాంగణం ఎదుట తాము వెంట తెచ్చిన పత్తికర్రలను ఒకచోట చేర్చి పెట్రోల్ పోసి తగలబెట్టారు. తమను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా బాధితరైతులు మాట్లాడుతూ గులాబీపురుగు సోకినపుడు నివారణకు ఎన్నో మందులు పిచికారీ చేశామని వాపోయారు. అయినా ఆ పురుగు ఉద్ధృతి తగ్గకపోగా.. మందులు పిచికారీ చేసిన రైతులు అస్వస్థతకు గురై అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. వారి వైద్యఖర్చులకు డబ్బులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పత్తి పంట స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా పూర్తి రాయితీతో కూడిన విత్తనాలు, మందులు, ఎరువులు సరఫరాల చేయాలన్నారు. లేనిపక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యవ ఎవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా బాల మేధావులు

## ముగిసిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలు

హయత్‌నగర్ : విద్యార్థులలోని నైపుణ్యాన్ని సానబట్టి వారిని భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ విద్యాపరిశోధనా సంస్థ డైరెక్టర్ శేషకుమారి, ఐఐసీటీ శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీధర్ అన్నారు. 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్(జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన)లో భాగంగా పెద్దఅంబర్‌పేట నగర పంచాయతీ లక్ష్మారెడ్డిపాలెంలోని కేండర్‌షైన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలు ముగిశాయి. ఈ పోటీకి తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాల నుంచి మొత్తం 125 ప్రాజెక్టులు రాగా 13 ప్రాజెక్టులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా బాల మేధావులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయినుంచే కృషి చేయాలన్నారు. ఈక్రమంలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు క్షేత్ర స్థాయి సందర్శనలకు అవకాశం కల్పించాలని సూచించారు. బాలల మేధస్సుకు ఉపాధ్యాయుల ఆలోచనలను తోడుగా చేసి గొప్ప ఆవిష్కరణలు తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వాలు తమ వంతుగా చేస్తున్న కృషికి పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం సహకారం అందించాలన్నారు. అనంతరం ఎంపికైన ప్రాజెక్టులకు సంబంధించి టీమ్ లీడర్‌తో పాటు గైడ్ టీచర్‌కు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్‌సీ తెలంగాణ కోఆర్డినేటర్ జి.కృష్ణవేణి, నాక్ సభ్యురాలు గీతాస్వామినాథన్, అకడమిక్ కోఆర్డినేటర్ చాంద్‌పాషా, రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అజయ్‌సింగ్, కేండర్‌షైన్ పాఠశాల ఛైర్మన్ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ రత్నారెడ్డి పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ లోకేశ్‌కుమార్



ఖానాపురం : ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించి సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి లోకేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించిన ఆయన ప్రజల నుంచి పలు సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లోకేశ్‌కుమార్ అధికారులతో మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల ఫలాలు లబ్ధిదారులకు చేరవేసే దిశగా అంకితభావంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల కార్యాలయాల్లో కాంపాసినేట్ గ్రౌండ్‌పై నియామకం చేయవలసి ఉన్న ఖాళీ పోస్టుల వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా పంపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను వారం రోజుల లోపు అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శివశ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నాగేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మురళీధర్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన రైతులు తమకు గతంలో తహసీల్దార్ మాధవి ఇచ్చిన పాసుపుస్తకాలను నిలుపుదల చేశారని, తమ భూములపై ఎటువంటి విభేదాలు లేవని తమకు పాసుపుస్తకాలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు.

ఇంటర్ విద్యార్థులకు పెంచిన పరీక్ష రుసుమును తగ్గించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఎస్‌కే మహి, ఆజాద్, ఉమ, అభి, మోహన్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలను ఎత్తివేయవద్దని సీపీఎం రెండో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చౌకధరల దుకాణం ద్వారా పేదలకు అందిస్తున్న తొమ్మిది రకాల వస్తువులు అందించేవారని ఇప్పుడు అవి అందించరనే వార్తల నేపథ్యంలో పేదలు భయపడుతున్నారని వివరించారు. వై.విక్రమ్, రమేశ్, వెంకట్‌కుమార్, వెంకన్నబాబు, రాము పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం నాయకులు బాసాటి హనుమంతరావు, మాచర్ల ఉపేందర్, మురళీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# రమణీయం లక్ష్మీనరసింహుని కల్యాణం..

లింబాద్రిగుట్ట భీమ్‌గల్ : అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు.. జగన్నాటక సూత్రదారిగా భావించే శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భీమ్‌గల్ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరాన ఉన్న శ్రీమన్నింబాచల క్షేత్రం (లింబాద్రిగుట్ట)పై కార్తీక మాసంలో జరిగే శ్రీవారి నిత్య బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కల్యాణ ఘట్టం ప్రధానమైంది. ఈ వేడుకను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం పది గంటలకు కొండపై ఉన్న గుహలో కొలువై ఉన్న స్వామి వారి మూల విరాట్‌ను ప్రధాన అర్చకులు అలంకరించారు. అనంతరం స్వర్ణాలంకరణ భూషితులైన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి, పార్థసారథి, విజయసారథి, పండితుల బృందం పుష్పాలంకృత పల్లకీలో ఉంచారు. నృసింహస్వామిని అశ్వవాహనంపై వూరేగింపుగా తీసుకువచ్చి సీతానగరంపై ఉన్న పురవీధుల్లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉంచి, శ్రీలక్ష్మీ దేవిని పల్లకీలో స్వామి వారికి ప్రదక్షిణం చేశారు. కల్యాణ క్రతువును జరిపించేందుకు అనుహానం యుంజాన ప్రథమం అనే శకునాది మంత్రాలను పఠిస్తూ అమ్మవారిని స్వామివారి వద్దకు చేర్చారు. ధర్మకర్త నంబి లింబాద్రి స్వామి వారికి శేష వస్త్రాలు, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వివాహం కోసం మంత్ర సంస్కారం చేసిన యజ్ఞోపవీతరణ ధారణ చేసి స్వామివారి పాదచిహ్నాలైన శఠగోపానికి అర్చకులు పాద ప్రక్షాళన చేశారు. కన్యాదాన విశేషాన్ని భక్తులకు వివరిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. కల్యాణ మండపం పూర్తిగా మహిళలు, భక్తులచే కిక్కిరిసి పోయింది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నంబి వాసుదేవ్, వేణు, నారాయణ్, ప్రణీత్, ఎంపీపీ కొండ గోదావరి, సీఐ పాలగుల్ల రమణారెడ్డి, ఎస్సైలు సుఖేందర్‌రెడ్డి, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్స్ జోన్

# వాల్ట్ డిస్నీ సృష్టి మిక్కీ మౌస్



మిక్కి మౌస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే ఆ బొమ్మ ఎలా పుట్టి, వెలుగు చూసిందనే విషయంలో మాత్రం ఇంకా చాలా మందికి సందేహాలున్నాయి. వాల్ట్ డిస్నీ తండ్రి ఓ దర్జీగా జీవనం సాగించేవాడు. పేదరికం కారణంగా డిస్నీ ఎనిమిదో తరగతి మించి చదవలేకపోయాడు. అయితేనేం. తన శక్తిపై గట్టి నమ్మకం కలిగిన డిస్నీ ఏమాత్రం నిరాశ, నిస్పృహలకు గురికాలేదు. ఓ కంపెనీలో పనిలో చేరాడు. అందిన జీతంలో కొంత పొదుపుచేసి, పెయింటింగ్ కళాశాలలో చేరి చదివాడు. ఆసక్తికి తగ్గట్టు అక్కడ పాస్ కూడా అయ్యాడు. ఓరోజు డిస్నీ ఓ చిత్రాన్ని గీసే సమయంలో అక్కడ ఓ చిట్టెలుక ఆడుతూ వచ్చింది.

అది ఏం చేస్తుందోనని డిస్నీ తీక్షణంగా పరిశీలించాడు. దాని చర్యలు ఆయన పాలిట ఓ హీరోయిజంలా అన్పించింది. దీంతో దానినే తన హీరోగా చేసుకుని, కార్టూన్లు రూపొందించాడు. అప్పటినుంచి క్రమంగా ఆ మిక్కీ మౌస్ ఏ స్థాయికి ఎదిగిందనే విషయాన్ని ఇక మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదనుకుంటా...

# ఏనుగులకూ లెక్కలొచ్చు




ఏనుగులంటే మీ అందరికీ ఇష్టమే కదూ.. అంత పెద్ద పెద్ద ఆకారాలతో ఉండే ఏనుగులపై ఎక్కి సవారి చేయాలని అందరికీ అనిపిస్తుంది. గుళ్లలో కనిపించే ఏనుగులకు అరటిపండు ఇచ్చి దాని తొండంతో ఆశీర్వాదం తీసుకోవాలంటే మరింత ఇష్టం కదూ.. మరి ఈ ఏనుగులకు కూడా లెక్కలు తెలుసంట. ఆ వివరాలేంటో ఇప్పుడు మనం చూద్దాం.. సాధారణంగా మనం సర్కస్‌లో చూసే ఏనుగులు ఫుట్‌బాల్ ఆడటం, క్రికెట్ బ్యాట్‌తో బంతిని తన్నటం లాంటి విన్యాసాలను చేస్తాయి. అయితే ఆసియా జాతి ఏనుగులకు కూడికలు కూడా తెలుసని జపాన్‌కు చెందిన కొంతమంది పరిశోధకులు నిరూపించారు. అదెలాగంటే.. మొదటగా ఒక బకెట్లో మూడు, మరో బకెట్‌లో ఐదు యాపిల్స్‌ను వేసి.. ఆ తర్వాత వాటికి మరో రెండు చొప్పున యాపిల్స్‌ను పరిశోధకులు జతకలిపారు. అంటే మొత్తం మీద ఒక బకెట్లో ఐదు, మరో బకెట్లో ఏడు యాపిల్స్‌ను వేసి ఎంపిక చేసుకున్న ఒక ఏనుగు ముందు పెడితే.. అది ఆ బకెట్లో ఏముందో చూడకుండానే ఎక్కువ పండ్లున్న బకెట్‌నే ఎంచుకుందట. ఆరుసార్లు ఇలా మార్చిమార్చి చేసినప్పటికీ అది ఎక్కువ పండ్లున్న బకెట్‌నే ఎంచుకుంది. పదిలోపు అంకెలతో కూడిన కూడికలను 87శాతం మేరకు ఆ ఏనుగు ఖచ్చితంగా ఎంపిక చేసుకుందట. కాబట్టి.. ఏనుగులకు కూడా కూడికలు బాగా తెలుసని దీన్నిబట్టి మనం అర్థం చేసుకోవాలి.

# కాగితం ఎలా పుట్టింది..?

కాగితం గురించి ఎంత చెప్పినా తీరదు. ప్రతి చోటా దీని అవసరం ఉందనే విషయం మీకు తెలుసు. అటు మీ పుస్తకాలు అయితేనేం, ఇటు వార్తా పత్రికలు అయితేనేం ప్రతిరోజు ఎంతో జ్ఞానాన్ని అందరికీ పంచుతున్న ఈకాగితం ముక్క అందులో విషయాన్ని చదివేసిన తర్వాత మాత్రం ఎంతో నిర్లక్ష్యానికి గురవుతోంది. అయితే చిత్తు కాగితాలను సైతం భద్రంగా సేకరించేవారున్నారు. అందులోని విషయాలను బట్టి వాటికి విలువ ఉంటుంది. ఇంటర్నెట్ సహా ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ, కాగితం విలువ కోల్పోలేదు. అయితే ఇది ఎలా పుట్టిందో తెలుసుకుందాం. క్రీ.పూ. 200లో పాత వస్త్రాలు, చేపల వలలతో కాగితం తయారుచేశారు. అయితే దాని తయారీ ఖర్చు చాలా అధికంగా ఉండటంతో కొద్ది కాలానికే ఆ ప్రయత్నాన్ని విరమించారు. మూడు వందల సంవత్సరాల తర్వాత కొయ్య సామగ్రి, మొక్కల కాండాలతో కాగితం తయారుచేసే విధానాన్ని శాయ్ లున్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. అప్పటి నుంచి నాణ్యత కలిగిన, చౌక ధరతో కూడిన కాగితం కోసం పరిశోధనలు కొనసాగుతూ వచ్చాయి. ఈ పరిస్థితిలోనే రెణీ డీ రీమర్ ఓ రకమైన ద్రవంతో కాగితం చక్కగా తయారుచేయవచ్చనే విషయాన్ని కనుగొన్నాడు.

చెట్ల కాండాన్ని బాగా రుబ్బడం ద్వారా వస్తున్న గుజ్జుతో ఇంటిని నిర్మించుకున్నాడు. దాంతో ఆయనకు చెట్ల కాండం నుంచి వచ్చే గుజ్జుతో మనం కోరుకునే రూపాన్ని అందుకోవచ్చనే విషయం బోధపడింది. ఆయన కాగితం తయారీకి అప్పట్లో ప్రాథమిక సూత్రం చెప్పగా, కాగితం తయారీ పూర్తి విధానాన్ని ఆ తర్వాత కెల్లర్ కనుగొన్నారు. ఒకే చెట్టు నుంచి పలు రకాలు కాగితాలు తయారుచేయవచ్చు. ఒక్కో రకమైన నాణ్యతకు, ఒక్కో రకమైన యంత్రం, రసాయనాలు వాడాల్సి ఉంటుంది.





# అందం రెట్టింపు చేసే గ్రీన్ టీ



సహజంగా ప్రతి ఒక్కరూ అందంగా మరియు ఆకర్షణీయంగా ఉండాలని కోరుకుంటారు. స్త్రీలు మాత్రమే కాదు, పురుషులు కూడా ఈ విషయంలో రాజీ పడరు. అందుకే అందంగా కనబడటం కోసం వివిధ రకాల బ్యూటీ ట్రీట్మెంట్స్ తీసుకోవడానికి బ్యూటీ సలోన్స్ మరియు బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతుంటారు. చర్మ సౌందర్యం రెట్టింపు చేసే గ్రీన్ టీ గురించి తెలుసుకుందామా...

చాలా వరకూ కొన్ని సెలూన్స్ లేదా పార్లర్స్‌లో కొన్ని మంచి బ్యూటీట్రీట్మెంట్స్ నే అందిస్తున్నాయి. ముఖ్యంగా చర్మ సంరక్షణలో ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడానికి నేచురల్ గా అందంగా మరియు అట్రాక్టివ్ గా కనబడుటకు ఇష్టపడుతుంటారు. అందుకు ఎక్కడ చూసినా బ్యూటీ పార్లర్స్ మరియు బ్యూటీ సెలోన్స్లూ పుట్టుకొస్తున్నాయి. ప్రపంచంలో ఉండే డెర్మటాలిజిస్ట్ ల అభిప్రాయం ప్రకారం చాలా మంది హోం రెమెడీస్‌ను ఉపయోగించి ఫేస్ ప్యాక్స్ మరియు ఫేషియల్ స్క్రబ్స్ ను ఉపయోగిస్తున్నాయి. అన్ని రకాల ఫేస్ ప్యాక్ లు ఇప్పటికీ ప్రతి ఒక్కరూ ఉపయోగించి ఉంటారు. అలాంటి నేచురల్ ఫేస్ ప్యాక్స్‌లో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేసే ఫేస్ ప్యాక్ గ్రీన్ టీ మరియు తేనె ఫేస్ ప్యాక్....

**గ్రీన్ టీ ఆరోగ్య రహస్యం:**

మహిళలు గ్రీన్ టీ ఖచ్చితంగా ఎందుకు త్రాగాలి...? రహస్యం ఏమిటి నేచురల్‌గా మనకు లభించిన గ్రీన్ టీ మరియు తేనెతో ఫేస్ ప్యాక్ వేసుకోవడం చాలా ఉత్తమంగా ఉంటుంది. ఈ ప్యాక్ తయారుచేసుకోవడం కూడా చాలా సులభం. ఈ రెండూ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండింటి మిశ్రమంతో ఫేస్ ప్యాక్ లను మరింతె ఎఫెక్టివ్‌గా తయారుచేసుకోవాలనుకుంటే మీకు దగ్గరలో ఉన్న బ్యూటీ సెలోన్స్‌ను సంప్రదించండి... గ్రీన్ టీ మరియు తేనెతో తయారుచేసే ఫేస్ ప్యాక్‌లను ముఖానికి వేసుకోవడానికి ముందు వాటిని యొక్క ప్రయోజనాలు మరి యు ఏవిధంగా ఉపయోగించాలన్న విషయాన్ని తెలుసుకొన్న తర్వాత, రెగ్యులర్‌గా వేసుకోవచ్చు. త్వరగా మరియు ఎఫెక్టివ్‌గా బరువు తగ్గించే గ్రీన్ టీ డె%ట్ ప్లాన్ మరి ఈ రెండింటి కాంబినేషన్ లో మీరు కూడా ఫేస్ ప్యాక్ వేసుకొని మీ చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకుంటే , ఫేస్ ప్యాక్ కోసం ఉపయోగించే కొన్ని హోం రెమెడీస్ పాటిస్తే మంచిది.

**బరువు తగ్గించే గ్రీన్ టీ:**

త్వరగా బరువు తగ్గించుకోవాలని మీరు ఆలోచిస్తున్నారు. అయితే మిమ్మల్ని త్వరగా బరువు తగ్గించే ఒక హెల్తీ వెయిట్ లాస్ సీక్రెట్ గ్రీన్ టీ డట్. శరీరంలో కొన్ని పౌండ్ల బరువు తగ్గించే టీలో గ్రీన్ టీ ఒక ఉత్తమైనటీ . ఈ గ్రీన్ టీ శరీరంలో అదనపు కొవ్వును కరిగించడం మాత్రమే కాదు, గ్రీన్ టీ మిమ్మల్ని ఫిట్ గా మరియు హెల్తీ ఉండేందుకు సహాయపడుతుంది. బరువు తగ్గించుకోవడం కోసం గ్రీన్ టీను డైట్ ప్లాన్ చాలా సింపుల్ గా ఫాలో అవ్వొచ్చు. ఈ గ్రీన్ టీ డైట్ అనుసరించడానికి మీరు చేయాల్సిందల్లా చాలా తక్కువ క్యాలరీలున్న ఆహారాలను తీసుకుంటూ, శరీరంలో క్యాలరీలను బ్యాలెన్స్ చేసుకోవాలి. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని జవీక్రియలకు వెచ్చదనం కలిగిస్తుందన్న విషయం మీకు తెలుసా? ఇలా జీవక్రియలకు హీటప్ చేయడంతో శరీరంలోని ద్రవాలు చాలా వేగవంతంగా పనిచేయడానికి సహాయపడుతాయి? మీ మెటబాలిజం రేటు కూడా వేగవంతం అవుతుంది. మీ శరీరానికి అవసరం అయ్యే మరింత ద్రవాలను సప్లై చేయడానికి సహాయపడుతుంది.

బరువు తగ్గడానికి మీరు గ్రీన్ టీ వెయిట్ లాస్ ప్లాన్ లో ఉన్నప్పుడు, కొన్న పౌండ్ల బరువు తగ్గించే గ్రీన్ టీ ఒక ఆరోగ్యకరమైన పానీయమని గుర్తుంచుకోవాలి. ఇంకా గ్రీన్ టీ త్రాగితే కడుపు నిండుగా అనిపిస్తుంది, ఇది చాలా త్వరగా ఆకలిని పెంచదు. కాబట్టి, ఎప్పుడైతే మీరు ఒక కప్పు గ్రీన్ టీను తీసుకుంటారో అప్పటి నుండి మరో 30-45నిముషాల పాటు ఆకలి కాకుండా ఉంటుంది. మన శరీరం ఎక్కువ సమయం ఆకలికాకుండా ఉంటుందో, అప్పుడు మీరు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మీద శ్రద్ధ పెట్టి సులభంగా బరువు తగ్గించుకోవచ్చు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.




# కేన్సర్‌ను జయిద్దాం!

కేన్సర్‌పై అవగాహన పెంచి, ఆ మహమ్మారిని నియంత్రించి, సత్వర చికిత్స తీసుకునేందుకు యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ కేన్సర్ కంట్రోల్ (యూఐసీసీ) ఒక రోజును కేటాయించింది. అదే.. అంతర్జాతీయ కేన్సర్ దినం.. ఫిబ్రవరి 4!! 2020 నాటికల్లా.. కేన్సర్ కేసులను, మరణాలను గణనీయంగా తగ్గించడమే ఈ రోజు ముఖ్యోద్దేశం. కేన్సర్.. ఒకప్పుడు అరుదుగా ఎక్కడో ఎవరికో వచ్చేది! కానీ ఇప్పుడు ఏ కేన్సర్ ఆస్పత్రిలో చూసినా రోగులు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు! మారుతున్న జీవనశైలి.. పొగాకు వినియోగం.. అసహజ శృంగారం.. ప్లాస్టిక్ వినియోగం.. కారణాలేవైనాగానీ, కేన్సర్ కేసుల సంఖ్య ఏటికేడాదీ ఆందోళనకరస్థాయిలో పెరుగుతోంది. ఈ దేశం ఆ దేశం అనే తేడా లేదు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉంది. గణాంకాలే ఇందుకు రుజువు. 2013లో సగటున ప్రతి పదిలక్షల మందిలో 700 మంది కేన్సర్ బారిన పడగా.. 2015నాటికి ఈ సంఖ్య సగటున 1000కి చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారమే.. 2015లో ఒక్క భారతలోనే 7 లక్షల మంది కేన్సర్‌కు బలయ్యారు. వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించినా.. కేన్సర్ మరణాల ఉద్ధృతిని ఆపలేకపోతుండటం విషాదం. కేన్సర్‌ను ఎదుర్కోవడంలో ఇన్నాళ్లుగా అనుసరిస్తున్న వైఖరే ఇందుకు కారణమని కొందరు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేన్సర్ వచ్చాక దాన్ని నయం చేయడంపై దృష్టి పెట్టడం వల్ల ఉపయోగం ఉండదని.. దాని వల్ల మరణాల రేటు తగ్గదని, చికిత్స కన్నా కేన్సర్ రాకుండా నివారించే పద్ధతులను లేదా తొలిదశల్లోనే గుర్తించి, సమర్థమైన చికిత్సనందించే విధానాన్ని అనుసరించడమే మేలని వారు సూచిస్తున్నారు. తొలిదశల్లోనే కేన్సర్‌ను గుర్తించేందుకు మారుమూల పల్లెల్లో సైతం కేన్సర్ స్క్రీనింగ్ పద్ధతులను.. అది కూడా తక్కువ ధరల్లో అందరికీ అందుబాటులోకి తేవాలని, ఆ పరీక్షలను అందరూ ఎప్పటికప్పుడు చేయించుకునేలా చూడాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కేన్సర్ నివారణకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో సంయుక్తంగా కృషి చేస్తే మంచిదని సలహా ఇస్తున్నారు. ఈమేరకు.. కేన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించి, చికిత్స చేయించడానికి కేంద్రం వచ్చే ఐదేళ్ల కాలానికిగాను రూ.15,855 కోట్లు కేటాయించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంది. ప్రాథమిక స్థాయి కేన్సర్ కేర్‌కు సంబంధించి ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు క్రాస్ సబ్సిడీ మోడళ్లను పరిశీలిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా కేన్సర్ నివారణపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇక.. ఈ కేన్సర్ స్క్రీనింగ్ వ్యవస్థలను ప్రజలు వినియోగించుకొనేలా చేయడం కూడా సవాల్‌తో కూడుకున్న పనే. ఉదాహరణకు రొమ్ము కేన్సర్‌నే తీసుకుంటే.. భారతలో దీని బారిన పడుతున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఒక్క 2013లోనే 47,587 మంది ఈ కేన్సర్ బారిన పడి మరణించారు. నిజానికి రొమ్ము కేన్సర్ స్టేజ్ జీరో నుంచి ప్రాణాంతస్థాయికి చేరుకోవడానికి 8 నుంచి 10 సంవత్సరాలు పడుతుంది. ముందే గుర్తిస్తే ప్రాణాపాయమే ఉండదు. శస్త్రచికిత్స అవసరమూ ఉండదు. కానీ, చాలామంది మహిళలు స్క్రీనింగ్‌కు రావడానికి ఇష్టపడరు. తొలిదశల్లోనే గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదనే విషయాన్ని వారికి బాగా తెలిసేలా చెప్పగలిగితేనే ఫలితం ఉంటుంది. పైగా.. కుటుంబంలో ఎవరైనా కేన్సర్ బారిన పడితే ఆర్థికభారం కూడా భరించలేని స్థాయిలో ఉంటుంది. సగటు మధ్యతరగతి భారతీయ కుటుంబాల వార్షికాదాయం కన్నా 20 రెట్ల దాకా కేన్సర్ చికిత్సకు ఖర్చవుతుంది. అదే తొలిదశల్లోనే గుర్తిస్తే ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉంది. అందుకే చాలా పాశ్చాత్యదేశాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నాయి. మనదేశంలోనూ ప్రభుత్వాలు ఈ రెండిటిపైనా (స్క్రీనింగ్, ప్రజలు స్క్రీనింగ్ కేంద్రాలకు వచ్చేలా చేయడం) దృష్టి సారిస్తే కేన్సర్‌ను చాలా వరకూ జయించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు.

**భారతలో ప్రతియేటా 3.5 లక్షల కేన్సర్ మరణాలు**

న్యూఢిల్లీ: భారతలో గుండె సంబంధిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాల తర్వాత రెండో స్థానం కేన్సర్ మరణాలదేనట! ప్రతియేటా మనదేశంలో మూడున్నర లక్షల మంది కేన్సర్‌తో మరణిస్తున్నారని ఇండియన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎసీఆర్) వెల్లడించింది. 2015కు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదికను ఉటంకిస్తూ.. దేశంలో ప్రతి ఏడాది ఏడు లక్షల కొత్త కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొంది. కేన్సర్ ద్వారా మరణాలు రానున్న 10-15 ఏళ్లలో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

**వీటితో తస్మాత్ జాగ్రత్త**

ఊబకాయ బాధితులు, మద్యపానం, ధూమపానం చేసేవారు, రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారు కేన్సర్ బారిన పడే ప్రమాదం ఎక్కువని వైద్యనిపుణులు చెబుతున్నారు. వారి ప్రకారం..

అధిక బరువుతో బాధపడేవారిలో పేగు, క్లోమ కేన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.

మద్యపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లు వచ్చే ముప్పు అధికం.

ధూమపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లతోపాటు ఊపిరితిత్తుల కేన్సర్, మరిన్ని రకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారికి ప్రధానంగా మూత్రాశయ కేన్సర్, ఇతర కేన్సర్లు వచ్చే ముప్పు ఎక్కువ.


# ఇక ఆపేయండి!

# చిత్రభాను

నితిన్ కథానాయకుడిగా నటించిన లై చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమలోకి అరంగేట్రం చేసింది తమిళమ్మాయి మేఘా ఆకాష్. ఈ సినిమాలో ఈ జంట కెమిస్ట్రీ బాగా కుదిరిందని ప్రశంసలొచ్చాయి. నితిన్ తాజా చిత్రంలో కూడా ఈ అమ్మడే కథానాయికగా నటిస్తున్నది. దీంతో వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తున్నదని సినీ వర్గాల్లో గుసగుసలు వినిపించాయి. నితిన్ సినిమా కోసం మేఘా ఆకాష్ ఓ తమిళ సినిమాను కూడా వదులుకుందని వినిపించింది. ఈ విషయం గురించి క్లారిటీ ఇచ్చింది మేఘా ఆకాష్. నితిన్‌తో నేను ప్రేమలో వున్నానని మీడియాలో వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదు. ఇద్దరం కలిసి వరుసగా రెండు సినిమాలు చేయడం వల్ల మాపై గాసిప్స్ స ృష్టించారు. మంచి ప్రాజెక్ట్ కావడంతో నితిన్ సినిమా కోసం డేట్స్ సర్దుబాటు చేసుకున్నాను. నితిన్ నాకు ఆత్మీయ మిత్రుడు. ఇకనైనా ఇలాంటి అసత్య వార్తల్ని ఆపేయండి అని వివరణ ఇచ్చింది. నితిన్-మేఘాఆకాష్ నటిస్తున్న తాజా చిత్రానికి క ృష?చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్-సుధాకర్‌రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## తండ్రి పాత్రలో తనయుడు!



ఎన్టీఆర్ జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం త్వరలో సెట్స్‌పైకి రానున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ పాత్రలో బాలక ృష? నటించనున్న ఈ చిత్రానికి తేజ దర్శకత్వం వహించనున్నారు. సాయి కొర్రపాటి, విష? ఇందూరితో కలిసి బాలక ృష? ఈ చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ తుది దశకు చేరుకున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ తనయుడిగా చైతన్యరథానికి సారథ్యం వహించిన హరిక ృష? పాత్రలో నందమూరి కల్యాణ్‌రామ్ కనిపించనున్నట్లు తెలిసింది. 1983 ఎన్నికల సమయంలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ అంతటా ఎన్టీఆర్ పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో చైతన్యరథం బాధ్యతల్ని హరిక ృష? నిర్వహించారు. ఇప్పుడు ఆయన పాత్రలో కల్యాణ్‌రామ్ అయితేనే బాగుంటుందని దర్శకుడు తేజ భావించి ఆయనను ఖరారు చేసినట్లు సమాచారం. ఎన్టీఆర్ పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రం ఫిబ్రవరి నుంచి లాంఛనంగా ప్రారంభం కానుంది.

## ప్రణయ పథంలో..



ఫిదా చిత్రం ద్వారా కెరీర్‌లోనే అతిపెద్ద సక్సెస్‌ను సొంతం చేసుకున్నారు వరుణ్‌తేజ్. తాజాగా ఆయన కథానాయకుడిగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్.ఎల్.పి పతాకంపై ఓ చిత్రం రూపొందుతున్నది. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ నిర్మాత. వెంకీ అట్లూరి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రాశిఖన్నా కథానాయిక. వచ్చే ఏడాది ఫిబ్రవరి 9న ఈ చిత్రం విడుదలకానున్నది. నిర్మాత చిత్ర విశేషాల్ని తెలియజేస్తూ ఓ జంట ప్రేమపయనానికి అందమైన దృశ్యరూపమే ఈ చిత్రం. లవ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్‌తేజ్ పాత్ర నవ్యపంథాలో సాగుతుంది. అతడి కెరీర్‌లో మరో వైవిధ్యమైన చిత్రంగా నిలుస్తుంది. వరుణ్‌తేజ్, రాశిఖన్నా కెమిస్ట్రీ అలరిస్తుంది. సరికొత్త ప్రేమకథగా దర్శకుడు ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.

ఇటీవల లండన్‌లో నలభై రోజుల పాటు ఏకధాటిగా చిత్రీకరణ జరిపాం. ఈ షెడ్యూల్‌తో 70 శాతం చిత్రీకరణ పూర్తయింది. డిసెంబర్‌లోగా షుటింగ్ పూర్తిచేస్తాం. తమన్ బాణీలు, జార్జ్.సి. విలియమ్స్ ఛాయాగ్రహణం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయి అని తెలిపారు.

## కన్నీటి వలస ద ృశ్యం



ఉపాధికోసం ఎడారి దేశాలకు వలస వెళ్లిన ప్రవాస భారతీయుల జీవితాల్ని, వారి కన్నీళ్లను కళ్లకు కట్టినట్లుగా ఆవిష్కరిస్తూ సామాజిక స్ప ృహతో దర్శకుడు సునీల్‌కుమార్‌రెడ్డి తెరకెక్కించిన గల్ఫ్ చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. కార్మికుల వ్యథలను మానవీయ కోణంలో వెండితెరపై ద ృశ్యమానం చేసిన చిత్రమిది. వలస కార్మికుల జీవితాలపై విస్తృత పరిశోధన చేసి, ప్రత్యక్షంగా వారి సమస్యలను తెలుసుకొని మనసుల్ని హత్తుకునేలా సునీల్‌కుమార్‌రెడ్డి ఈ సినిమాను రూపొందించారు. సందేశాత్మక కథాంశానికి కమర్షియల్ హంగులను అద్ది రూపొందించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను అందుకుంటున్నది. తెలంగాణలోని సిరిసిల్ల చేనేత కార్మిక కుటుంబానికి చెందిన శివ అనే యువకుడు, ఆంధ్రా ప్రాంతానికి చెందిన లక్ష్మి అనే అమ్మాయి ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళతారు. ప్రయాణంలో వారిద్దరి మధ్య మొదలైన పరిచయం కొద్ది రోజుల్లోనే ప్రణయంగా మారుతుంది. కోటి ఆశలతో గల్ఫ్‌లో అడుగుపెట్టిన వారి జీవితాలు కొద్ది రోజుల్లోనే కల్లలవుతాయి. ఎడారి దేశంలో ఎన్నో వ్యయప్రయాసల్ని ఎదుర్కొంటారు. ఆ కష్టాలకడలి నుంచి బయటపడేందుకు ఆ జంట ఎలాంటి ప్రయత్నాలు చేశారన్నదే ఈ చిత్ర ఇతివ ృత్తం. ఓ జంట ప్రేమకథ ద్వారా గల్ఫ్ వ్యథలను సినిమాలో హ ృద్యంగా చూపించారు సునీల్‌కుమార్‌రెడ్డి. సినిమాటిక్ ఫీల్ కాకుండా నిజజీవితాల్ని చూస్తున్న అనుభూతిని పంచిందీ చిత్రం. పులగం చిన్నారాయణ సంభాషణలు అర్థవంతంగా సాగుతూ హ ృదయాల్ని స్ప ృశించాయి.డబ్బు సంపాదన కోసం గల్ఫ్‌లో అడుగుపెడుతున్న భారతీయులు ఏ విధంగా శ్రమ దోపిడికి గురవుతున్నారు? అక్కడ బానిసలుగా మారి ఎన్ని కష్టాలను అనుభవిస్తున్నారు? దళారుల మోసాలు, అరబ్బుల దాష్టికాల వల్ల ఎలాంటి హింసలకు గురవుతున్నారనే అంశాలను యదార్థ కోణంలో చూపించారు. కుటుంబాలకు దూరమై భారతీయులు ఎదుర్కొంటున్న సంఘర్షణను, తమ వారి రాక కోసం కన్నీళ్లతో ఎదురుచూస్తున్న కన్నవారి బాధను ప్రధాన పాత్రల ద్వారా ఆవిష్కరించిన విధానం ప్రతి ఒక్కరి హ ృదయాన్ని కదిలిస్తుంది. ఈ సినిమా గురించి సునీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ సమస్యలపై ప్రజల్లో కొంతైనా మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో చేసిన చిత్రమిది. మా ప్రయత్నంలో సఫలీక ృతమయ్యామని అనుకుంటున్నాం అని తెలిపారు.



## ప్రేమ మాయలో పడితే..

అరుణ్‌గుప్తా, సావేరి, జయవర్ధన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం పడిపోయా నీ మాయలో. ఆర్.కె. కాంపల్లి దర్శకత్వం వహించారు. మహేష్ పైడ, భరత్ అంకతి నిర్మించారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌తో పాటు టీజర్‌ను చిత్రబ ృందం ఆదివారం హైదరాబాద్‌లో విడుదలచేసింది. ఈ సందర్భేగా నిర్మాతలు మాట్లాడుతూ తొలిప్రేమ తాలూకు మధుర భావనలకు అందమైన ద ృశ్యరూపంగా నిలిచే చిత్రమిది. వినోదానికి పెద్దపీట వేస్తూ రూపొందించాం. వరంగల్, ఖమ్మం, వైజాగ్‌లలో ప్రధాన ఘట్టాలను చిత్రీకరించాం. నటీనటులు కొత్తవారైనా అనుభవజ్ఞుల్లా అద్భుతమైన అభినయాన్ని కనబరిచారు అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ పూరి జగన్నాథ్‌కు నేను వీరాభిమానిని. ఆయన శైలిలోనే ఈ సినిమా చేశాను అని తెలిపారు. వినోదాన్ని నమ్మి తాము చేస్తున్న ఈ ప్రయత్నం తెలుగు ప్రేక్షకుల్ని మెప్పిస్తుందనే నమ్మకముందని హీరో అరుణ్ గుప్తా చెప్పారు.

# మరో స్టార్ హీరో పొలిటికల్ పార్టీ



సినిమా తారలంతా రాజకీయాల్లోకి రావటానికి తహ తహలాడుతున్నారు ఇప్పటికే తమిళ నాట రజినీకాంత్, కమల హాసన్ ఇదే ప్రయత్నాల్లో ఉన్నారు. కమల్ ఇప్పటికే సొంత పార్టీ అనే నిర?యం లో ఉండగా రజినీకాంత్ ఇంకా ఏ నిర్ణయమూ తేల్చనే లేదు.. ఇక మనదగ్గర పవన్ చురుకుగా పావులు కదుపుతూనే ఉన్నాడు. వీళ్ళంతా ఎవరి హడావిడిలో వాళ్ళుండగానే గప్ చిప్ గా తన పార్టీ ని ప్రకటించేసాదు కన్నడ హీరో ఉపేంద్ర. విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి ఆదరణ ఉన్న కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర రాజకీయ రంగప్రవేశం చేశారు. 'కరా?టక ప్రజ్ఞావంత జనతాపక్ష పార్టీ' పేరుతో రాజకీయ పార్టీని ప్రకటించారు. పార్టీ లోగోను కూడా ఆవిష్కరించి సిద్ధాంతాలను కూడా ప్రకటించారు. పార్టీ సిద్ధాంతాలను మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరులోని గాంధీభవన్ వేదికైంది.రాజకీయరంగంలో డబ్బు ప్రభావం బాగా పెరిగిపోయిందని.. దాన్ని అంతం చేసేందుకు శాయశక్తులా పోరాటం చేస్తామని ఉపేంద్ర ఈ సందర్భేగా హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు ఉన్నత విద్యావంతులై ఉంటేనే మంచిదని అభిప్రాయపడ్డారు. రైతుల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి క ృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తుందని ఉపేంద్ర పేర్కొన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం, పార్టీ లక్ష్యమని ఈ సందర్భేగా ఉపేంద్ర పేర్కొన్నారు. ఇది తన పార్టీ కాదని, ప్రజల పార్టీ అని తెలిపారు. ప్రజల కోసం తాను ఒక వేదికను మాత్రమే సిద్ధం చేశానని... తన లక్ష్యాలతో ఏకీభవించేవారంతా పార్టీలో భాగస్వాములు కావచ్చని, సమాజంలో మార్పును తీసుకురావడమే తన కల అని చెప్పారు.

ఉపేంద్ర అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భేగా అందరూ ఖాకీ షర్టులను ధరించారు.

రాజకీయరంగంలో డబ్బు ప్రభావం బాగా పెరిగిపోయిందని... దాన్ని అంతం చేయడానికి శాయశక్తులా పోరాటం చేస్తామని చెప్పిన ఉపేంద్ర. ప్రజాప్రతినిధులు ఉన్నత విద్యావంతులై ఉంటేనే మంచిదని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ఉపేంద్ర భార్య ప్రియాంక కూడా హాజరయ్యారు.

# ఆడాలి.. గెలవాలి.. అదే నా లక్ష్యం



హైదరాబాద్ :వరసగా 2 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించి స్వదేశం చేరుకున్న స్టార్ షట్లర్, తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం (అక్టోబర్ 31) ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న శ్రీకాంత్కు ఘన స్వాగతం లభించింది. అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిదాంబి మాట్లాడుతూ.. వరసగా 2 సూపర్ సిరీస్ టైటిళ్లు గెలవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపాడు. నా విజయాల వెనుక కోచ్ పుల్లెల గోపిచంద్ కృషి ఎంతో ఉంది. నేను ఆడిన రెండు సిరీస్‌లు చాలా కఠినమైనవి. అత్యుత్తమ ఆటగాళ్లతో తలపడి గెలవడం సంతృప్తినిచ్చింది. ప్రత్యర్థులపై ఆధిపత్యం కనబరచడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో మరిన్ని టోర్నీలు గెలవడానికి ప్రయత్నిస్తా అని శ్రీకాంత్ అన్నాడు. ఒకే ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు గెలిచిన శ్రీకాంత్.. భారత సత్తా చాటాడు. ఈ ఏడాది అతడు ఇండోనేషియా ఓపెన్, ఆస్ట్రేలియా ఓపెన్, డెన్మార్క్ ఓపెన్ సహా ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకొని.. ప్రపంచ దిగ్గజ ఆటగాళ్లు లీ చాంగ్ వీ, లిన్ డాన్, చెన్ లాంగ్ సరసన నిలిచాడు. ఈ నేపథ్యంలో నంబర్ వన్ ర్యాంకు గురించి ప్రశ్నించగా.. నం.1 కావాలని ఎవరికైనా ఉంటుంది. అయితే ఇప్పటి వరకు నేను ర్యాంకుల గురించి ఆలోచించలేదు. ప్రస్తుతం.. ఆడాలి, గెలవాలి అన్నదే నా లక్ష్యం. డెన్మార్క్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లతో ర్యాంకు మెరుగవ్వొచ్చు అని పేర్కొన్నాడు. వరస విజయాలతో దూసుకెళుతున్న శ్రీకాంత్ను.. ప్రకాశ్ పదుకొనె, గోపీచంద్ లాంటి దిగ్గజాల సరసన చేరానని భావిస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దీనికి అతడు బదులిస్తూ వారి సరసన నిలబడే స్థాయి నాకింకా రాలేదు. ఇంకా మెరుగ్గా ఆడాలి. సూపర్ సిరీస్‌ల కంటే పెద్ద విజయాలు కావాలి. ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్ లాంటి టోర్నీల్లో పతకాలు సాధించినప్పుడు వారి స్థాయికి చేరుకుంటానేమో అని పేర్కొన్నాడు. భారత పురుషుల సింగిల్స్ ఇప్పుడు మంచి స్థితిలో ఉందని శ్రీకాంత్ తెలిపాడు.

నేను 4 టైటిళ్లు సాధించా. సాయిప్రణీత్ ఒక టైటిల్ గెలిచాడు. ప్రణయ్ అద్భుతంగా ఆడుతున్నాడు.. అతడు డెన్మార్క్ ఓపెన్‌లో లీ చాంగ్ వీని ఓడించాడు. ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌లో నాకు గట్టి పోటీ ఇచ్చాడు. అందరూ బాగా ఆడుతున్నారు అని అతడు చెప్పుకొచ్చాడు.

# సీఎం కార్యాలయానికి కాషాయం రంగు



లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లో భాజపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అక్కడ అన్నీ కాషాయమయం అవుతున్నాయి. మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని బస్సులను కాషాయం రంగులోకి మార్చగా.. తాజాగా సీఎం అధికారిక కార్యాలయానికి కూడా ఆ రంగే వేస్తున్నారు.

యూపీ రాజధాని లఖ్‌నవూలోని లాల్‌బహదూర్ శాస్త్రీ భవన్‌లో సీఎం అధికారిక కార్యాలయంతో పాటు పలు సీనియర్ అధికారుల ఆఫీసులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ భవనం యూపీ సంప్రదాయ తెలుపు, నీలం రంగుల్లో ఉంది. అయితే తాజాగా దీనికి కాషాయ రంగు వేస్తున్నారు. దీంతో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార భవనాలను సైతం ప్రభుత్వం కాషాయ మయం చేస్తోందని ఆరోపిస్తున్నాయి.

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఎప్పుడూ కాషాయ రంగు దుస్తుల్లోనే కనబడుతున్న విషయం తెలిసిందే. ఆయన ఆఫీసులో వినియోగించే టవల్స్ దగ్గర్నుంచి.. కర్టెన్ల వరకు అన్నీ ఇదే రంగులో ఉంటాయట. ఇటీవల 50 ప్రభుత్వ రవాణా బస్సులను కూడా కాషాయంలోకి మార్చారు.

# గిరిజనుల రిజర్వేషన్లను పది శాతానికి పెంచాలి

నాంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో గిరిజన్ల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని, ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చే ఆలోచనను విరమించుకోవాలని గిరిజన రాజకీయ ఐకాస ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ధర్మానాయక్, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.వివేక్ వినాయక్, ప్రదేశ్ ఎరుకల సంఘం ప్రధానకార్యదర్శి రాజు, బి.రాము, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి ఎం.శోభన్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.గణేష్‌నాయక్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ వస్తే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల రిజర్వేషన్లను 6.6 శాతమే అమలు చేయడం వల్ల గిరిజనులు 4 శాతం రిజర్వేషన్లను నష్టపోతున్నారని వాపోయారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం 107774 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించిందని, దీంతో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో కూడా గిరిజనులు 4శాతం నష్టపోయేప్రమాదం ఏర్పడిందని వాపోయారు. గిరిజనుల రిజర్వేషన్లను వెంటనే ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 10శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ యోగితారాణాకు వారు విజ్ఞాపన పత్రం అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంపై ఒత్తిడి

హైదరాబాద్: కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డా.పిడమర్తి రవి అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం నవంబర్ మొదటి వారంలో చలో దిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ మాదిగ విద్యార్థి, యువజన సదస్సు నిర్వహించారు.

# కోహ్లీకి స్నేహితురాలు ఉంటే సమస్యేంటి..

**- ఆశిష్ నెహ్రా**



దిల్లీ: భారత బౌలర్ ఆశిష్ నెహ్రా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై పలికేందుకు సిద్ధమయ్యాడు. భారత్-న్యూజిలాండ్ మధ్య బుధవారం దిల్లీలోని ఫిరోజ్‌షా కోట్ల మైదానంలో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్ ద్వారా నెహ్రా తన అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై పలకనున్నాడు. సొంతగడ్డపై అభిమానుల మధ్య వీడ్కోలు పలకాలని ఉందని గతంలో బీసీసీఐకి తెలిపాడు.

తాజాగా నెహ్రా ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో అతనికి ప్రేమపక్షులు కోహ్లీ-అనుష్క గురించి ప్రశ్నించగా.. వీరిద్దరి విషయంలో మీడియానే ఎక్కువ చేస్తోందని నా అభిప్రాయం. క్రికెటర్లు ఏడాదిలో ఎక్కువ సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపలేరు. ఒకవేళ విరాట్ కోహ్లీకి హై ప్రొఫైల్ గర్ల్‌ఫ్రెండ్ ఉంటే సమస్య ఏమిటో నాకు అర్థం కాదు. ఇక్కడ సమస్య అంతా ప్రజల నుంచే. వారిద్దరి గురించి ఏవేవో వార్తలు పుట్టిస్తారు.

ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుంటారు. అని నెహ్రా అన్నాడు. అనంతరం తన ఆట గురించి మాట్లాడుతూ.. అందరూ నేర్చుకుని ఆ తర్వాత ఆడతారు.. నేను మాత్రం ఆడుతూ నేర్చుకుంటా. అని తెలిపాడు.

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు ఎంపికైన నెహ్రా తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. దీంతో బుధవారం కివీస్‌తో తలపడే భారత తుది జట్టులో నెహ్రా స్థానం దక్కించుకుంటాడో లేదో చూడాలి.

## ప్రభుత్వ ఆమోదిత చిట్స్‌లో

# పొదుపు శ్రేయస్కరం

హైదరాబాద్ : ప్రభుత్వ ఆమోదం పొందిన చిట్‌ఫండ్ కంపెనీల్లో పొదుపు చేయడం అన్ని విధాలా శ్రేయస్కరమని చిట్ ఫండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.రాజిరెడ్డి అన్నారు. ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో ఓ హోటల్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మధ్యతరగతి, అంతకు దిగువన ఉప్న ప్రజలు తాము సంపాందించిన దాంట్లో నుంచి క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించేలా ఆర్థిక క్రమశిక్షణ నేర్పడంలో చిట్‌ఫండ్స్ ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. ప్రభుత్వ అనుమతి లేని చిట్స్‌లో డబ్బు కట్టిన వారు సమయానికి డబ్బు ఇవ్వకుండా ఉడాయిస్తున్న వారు ఉన్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిఘాను తీవ్రతరం చేయాలన్నారు. చిట్‌ఫండ్ వ్యవస్థను వస్తుసేవా పన్నులో భాగంగా 12 శాతం పరిధిలోకి తెచ్చారని, ఇందులో మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఉంటారన్న విషయం మరవరాదన్నారు. ఐదుశాతం పరిధిలోకి చిట్‌ఫండ్స్ సంస్థలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పి.శ్రీనివాస్, ఎన్.రామ్మోహన్‌రావు, జి.అనంతరెడ్డి, సి.హెచ్.సత్యనారాయణరావు, జి.కోమల్ రెడ్డి, రాజిరెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ శర్మ సరికొత్త రికార్డు



కాన్పూర్: భారత క్రికెట్ జట్టు వన్డే వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే ఫార్మాట్ లో 150 సిక్సర్లను అత్యంత తక్కువ ఇన్నింగ్స్ ల్లో సాధించిన తొలి భారత క్రికెటర్ గా రోహిత్ రికార్డు నెలకొల్పాడు. 171 మ్యాచ్ ల్లో 165 ఇన్నింగ్స్ ల్లో రోహిత్ 150వ వన్డే సిక్సర్ ను సాధించాడు. ఇది భారత తరపున వేగవంతమైన మైలురాయి. న్యూజిలాండ్ తో ఇక్కడ ఆదివారం జరిగిన మూడో వన్డేలో రోహిత్ ఈ ఘనత సాధించాడు. ఆ మ్యాచ్ లో రెండు సిక్సర్లు సాధించిన రోహిత్ శర్మ.. 150 సిక్సర్ల క్లబ్ లో చేరిపోయాడు. ఓవరాల్ గా చూస్తే ఈ ఫీట్ ను తక్కువ ఇన్నింగ్స్ ల్లో సాధించిన రెండో క్రికెటర్ రోహిత్ శర్మ. ఇక్కడ పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది తొలి స్థానంలో ఉన్నాడు. 160 ఇన్నింగ్స్ ల్లోనే 150 సిక్సర్ల మార్కును చేరి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక192 ఇన్నింగ్స్ ల్లో 150 సిక్సర్ల మార్కును చేరిన మహేంద్ర సింగ్ ధోని భారత తరపున రెండో స్థానంలో ఉన్నాడు.ఓవరాల్ గా ఈ ఫీట్ ను తక్కువ ఇన్నింగ్స్ ల్లో సాధించిన ఐదో క్రికెటర్ ధోని. ఇక్కడ ఏబీ డివిలియర్స్ మూడో స్థానంలో, క్రిస్ కెయిన్స్ నాల్గో స్థానంలో ఉన్నారు. వీరిలో ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ధోని, ఏబీ డివిలియర్స్ లు రెండొందల వన్డే సిక్సర్లను దాటిన ఆటగాళ్లు.

# కోహ్లీ వల్ల నా ఉద్యోగానికి ఎసరు..!



దిల్లీ: ప్రస్తుతం భారత క్రికెట్ జట్టుకు ఒంటిచేత్తో విజయాలు అందిస్తోన్న విరాట్ కోహ్లీని జట్టులోకి ఎంపిక చేసినందుకు తనను ఉద్యోగంలో నుంచి తొలగించారని మాజీ క్రికెటర్, మాజీ సెలక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తెలిపారు. ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయ్ రాసిన డెమోక్రసీ ఎలెవన్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎందరో మాజీ క్రికెటర్లు హాజరైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దిలీప్.. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ ఉద్యోగం ఎలా పోయిందో వివరించాడు.

# 98 శాతం గుడుంబాను నిర్మూలించాం




హైదరాబాద్ : రాష్ట్రంలో 98 శాతం గుడుంబాను నిర్మూలించామని ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు తెలిపారు. గుడుంబా నిర్మూలన - పునరావాసంపై శాసనసభలో లఘు చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపుతామని సీఎం కేసీఆర్.. వరంగల్‌లో ప్రకటించిన విషయాన్ని పద్మారావు గుర్తు చేశారు. సీఎం ప్రకటన నాటి నుంచి నేటి వరకు గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. గుడుంబా తయారీ నిషేధంపై గతంలో చర్యలు తీసుకున్నారు.. కానీ ఫలితం లేదన్నారు. గుడుంబా నిర్మూలనకు విద్యావంతుల నేతృత్వంలో అధ్యయనం జరిగినప్పటికీ.. అధ్యయన నివేదికలను నాటి ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయన్నారు.

కరుడగట్టిన 89 మందిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. 5,638 మందికి పునరావాసం కల్పించామన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గుడి, బడి వద్ద ఉన్న వైన్‌షాపులను అనుమతించడం లేదన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా.. కేసీఆర్ ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తుందన్నారు. గుడుంబా నిర్మూలనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ధూల్‌పేటలో ఖాళీగా ఉన్న 5 ఎకరాల స్థలంలో గుడుంబా తయారీ చేస్తున్న వారికి పునరావాసం కల్పించి.. వారి జీవనోపాధికి చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేస్తామన్నారు. గుడుంబా కేసులు నమోదు కానివారికి కూడా పునరావాసం కల్పిస్తామన్నారు. తొలిదశలో బైండోవర్ అయినవారికి ఉపాధి కల్పించామని గుర్తు చేశారు. ధూల్‌పేటకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని మంత్రి ప్రకటించారు.

గుడుంబా తీవ్రత ఎక్కువ అవుతున్న ప్రాంతాలపై దృష్టి సారించి.. గ్రామ సభల ద్వారా గుడుంబా నిర్మూలనకు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. గుడుంబా నియంత్రణకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఉద్ఘాటించారు. జీవనోపాధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీవనోపాధిలో భాగంగా కిరాణ దుకణాలు, బట్టల దుకాణాలు, గాజుల దుకాణాలు, చెప్పుల దుకాణాలతో పాటు ఇతర ఉపాధిని కల్పించామన్నారు. వీరందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందజేశామని మంత్రి పద్మారావు స్పష్టం చేశారు.

# ఆధార్ తప్పనిసరి దేశ భద్రతకు ముప్పు



దిల్లీ: పలు సంక్షేమ పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పలువురు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై భాజపా ఫైర్ బ్రాండ్, రాజ్యసభ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి మంగళవారం ట్విటర్ ద్వారా స్పందించారు. ఆధార్‌ను తప్పనిసరి చేయడం వల్ల దేశ భద్రతకే ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఈ విషయాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిగణలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నాను. దీనిపై సవివరంగా ప్రధాని నరేంద్రమోదీకి త్వరలోనే లేఖ రాస్తాను. అని స్వామి ట్విటర్‌లో పేర్కొన్నారు.

ఆధార్ తప్పనిసరి అంశాన్ని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారించిన విషయం తెలిసిందే. ఆధార్ తప్పనిసరిని వ్యతిరేకిస్తూ దాఖలైన పటిషన్లపై వాదనలు ఆలకించడానికి విస్తృత రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. నవంబరు నెలాఖరు నుంచి విచారణ ప్రారంభం కానుంది.






VIJAYABHANU - Hyderabad

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com